




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 214 | కర్నూలు | మంగళవారం సెప్టెంబర్ 02 202

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# భారత్, రష్యాలది బలమైన స్నేహం

## పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

## షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్1 ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నా యన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్ల్‌టోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని



మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే లక్ష్యం

## సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు

## రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు

## అన్నమయ్య జిల్లాలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు



అన్నమయ్య,సెప్టెంబర్1 : రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం అన్నారు. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్డుపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది. ఉద్యానపంటలు, డెయిరీ, పశుసంపద బాగా పెరిగింది.‘ అని చంద్రబాబు అన్నారు. వైకాపా ఎమ్మెల్యలకు సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ పార్టీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు.

# ఈసీపై త్వరలో పెద్ద బాంబు పేలుస్తా..

బిహార్: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి భారత ఎన్నికల సంఘంపై విమర్శలు గుప్పించారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా బిహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే.. ఓటు చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర చివరి రోజుకి చేరింది. ఆగస్టు 17న ప్రారంభమైన ఈ యాత్ర ఇవాళ్టి (సెప్టెంబర్ 1న)తో ముగియనుంది. ఓటర్ల జాబితాలో ఈసీ అవకతవకలకు పాల్పడిందని, బీజేపీ అప్రజాస్వామికంగా ఓటు చోరీ చేసిందని ఆరోపిస్తూ.. రాహుల్‌గాంధీ ఈ యాత్రను చేపట్టిన సంగతి తెలిసిందే. యాత్ర చివరి రోజు కావడంతో తేజస్వియాదవ్, కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ, సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేష్ యాదవ్, సీపీఐ నేత దీపాంకర్ భట్టాచార్య, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఓట్ల చోరీపై త్వరలో




మరో పెద్ద బాంబు పేలుస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. బాంబును ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఆ బాంబుతో ప్రధాని మోదీ ఇక దేశానికి తన ముఖాన్ని చూపించలేరని విమర్శించారు. బీజేపీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా.. ప్రవర్తించిందని ఆరోపించారు. ఎవరు ఏ తప్పు చేసిన ఎప్పుడో ఒక సమయంలో దొరికిపోతారని.. ఇప్పుడు ఆ సమయం బీజేపీకి వచ్చిందని స్పష్టం చేశారు. ఓట్ల చోరీలో వాస్తవాలను ప్రజలు తెలుసుకోబోతున్నారని తెలిపారు. కాగా.. ఈ యాత్ర బీహార్‌లో 25 జిల్లాల వ్యాప్తంగా.. 110 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ.. 1300 కిలోమీటర్ల మేర సాగింది.


అయితే గతంలో.. కూడా ఈసీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశం మొత్తం దుమారం రేపిన సంగతి తెలిసిందే. బీజేపీకి అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తోందని, అనేక రాష్ట్రాల ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని చెప్పారు. ఈ క్రమంలో బిహార్ ఓటర్ల జాబితా సవరణపై విరుచుకుపడ్డారు. వేలల్లో నకిలీ ఓటర్లు ఉన్నారని, ఒకే ఇంటిలో 80 మంది ఓటర్లు ఉన్నారని ఆరోపించారు. దీనిపై మీడియా సమావేశంలో ప్రజంటేషన్ ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనేత.. ఈసీపై పలు ఆరోపణలు గుప్పించారు. ఈసీ అక్రమాలకు పాల్పడిందన పేర్కొంటూ పలు ఆధారాలను బయటపెట్టారు. ఇటీవల పలు రాష్ట్రాలు అసెంబ్లీ, గతేడాది లోక్‌సభ ఎన్నికల్లోనూ అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఎన్నికల ఫలితాలపై తాము పరిశోధన చేశామని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు.

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

## పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత

## చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు

అమరావతి,సెప్టెంబర్1: పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ



చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వరలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

# బంగాళాఖాతంలో ఏర్పడనున్న మరో అల్పపీడనం

## అప్రమత్తంగా ఉండాలని ఐఎండి హెచ్చరిక

విశాఖపట్నం,సెప్టెంబర్1 బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం ఐఎండీ వెల్లడించింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలకు భారీ నుంచి అతిభారీ వర్ష సూచన ఉన్నట్లు- పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసింది. ఇదిలావుంటే ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోని తమ్మిలేరు జలాశయానికి వరదనీరు పోటెత్తుతుందని తమ్మిలేరు జలాశయం ఇరిగేషన్ ఏఇ లాజర్ బాబు తెలిపారు. సోమవారం ఏఇ లాజర్ బాబు మాట్లాడుతూ ... తమ్మిలేరు జలాశయం ప్రస్తుత నీటిమట్టం 348.8 ఉండగా, ఇన్‌ఫ్లో 1800 క్యూసెక్కులు ఉండగా 3000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. తమ్మినేని జలాశయం పరీవాహ ప్రాంతాలు ధర్మాజీగూడెం గొల్లపూడిలోపుడి బలివే, ఏలూరు జలాశయం చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# క్లెయిమ్స్ దాఖలుకు గడువు పొడిగించేది లేదన్న సుప్రీం

న్యూఢిల్లీ: బిహార్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కింద క్లెయిమ్స్, అభ్యంతరాల సమర్పణకు ఈసీఐ విధించిన సెప్టెంబర్ 1వ తేదీ గడువును పొడిగించేందుకు సుప్రీంకోర్టు సోమవారంనాడు నిరాకరించింది. ఈ ప్రక్రియకు రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని ఆదేశించింది.సెప్టెంబర్ 1వ తేదీ తరువాత కూడా అభ్యంతరాలు ఏవైనా ఉంటే సమర్పించవచ్చని, అర్హమైన దరఖాస్తులు ఉంటే ఎన్నికల జాబితా ఫైనలేజ్ చేసేంతవరకూ పరిశీలించగలమని విచారణ సందర్భంగా కోర్టుకు ఈసీఐ తెలిపింది. అలాంటి క్లెయిమ్స్‌ను నామినేష్ల దాఖలుకు చివరి రోజు వరకూ పరిశీలించగలమని, అర్హమైన వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చగలమని పేర్కొంది.అయితే కమిషన్ సబ్మిషన్‌పై కోర్టు స్పందిస్తూ, గడువు పొడిగించడం వల్ల ఇది ‘ముగింపులేని ప్రక్రియ’గా మారే అవకాశం ఉందని, నిబంధనల ప్రకారం నిర్దేశించిన మొత్తం షెడ్యూల్ పట్టాలు తప్పే ప్రమాదం ఉందని పేర్కొంది. కాగా, డాక్యుమెంట్లు అసంపూర్తిగా ఉన్న వారికి ఏడు రోజుల్లోగా నోటీసులు పంపుతామని కోర్టుకు ఈసీ తెలిపింది. ఇంతవరకూ ముసాయిదా 99.5 శాతం ఓటర్లు ఎలిజిబిలిటీ డాక్యుమెంట్లు సమర్పించినట్టు వివరించింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగాంగా క్లెయిమ్స్, అభ్యంతరాలను తెలియజేసేందుకు గడువును పొడిగించాలని ఆర్జేడీ, ఏఐఎంఐఎం దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తాజాగా విచారణ జరిపింది.



# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

## 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు

## సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు

న్యూఢిల్లీ,సెప్టెంబర్1: స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది.

# సంపాదకీయం

## ఇండియా,చైనా సంబంధాలు కొత్త దారి ?

భారత్ నుంచి వచ్చే దిగుమతులపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల భారం అమల్లోకి వచ్చిన కొన్ని గంటల తర్వాత భారత ప్రధాని నరేంద్రమోదీ చైనాలో అడుగు పెట్టారు.ప్రస్తుతం భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వజ్రాలు, రొయ్యలు వంటి వాటిపై 50శాతం సుంకం చెల్లించాల్సి ఉంది.రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు భారత్‌కు ఈ శిక్ష విధించినట్లు ట్రంప్ చెబుతున్నారు.భారత ఎగుమతుల లక్ష్యాలపై ట్రంప్ సుంకాలు బలమైన శాశ్వత గాయాలను మిగిల్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితుల మధ్య ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాల నాయకులు తమ మధ్య వాణిజ్య సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నారు.అయితే గతంలో ఈ రెండు దేశాల మధ్య సంబంధాల్లో అపనమ్మకం, సరిహద్దు వివాదాలు కీలకంగా ఉన్నాయి.సింపుల్‌గా చెప్పాలంటే, ఈ రెండు దేశాల సంబంధాల్లో ఏం జరుగుతుందనేది ప్రపంచ దేశాలకు ఆసక్తికరంగా మారింది.అమెరికా, పశ్చిమ దేశాలు భావిస్తున్నట్లు చైనాకు వ్యతిరేకంగా భారత్ ఎన్నటికీ ఒక రక్షణ కవచంగా ఉండదు. మోదీ పర్యటన కీలక మలుపును సూచిస్తుంది" అని ఆయన ఆ వ్యాసంలో పేర్కొన్నారు.భారత్, చైనా ప్రపంచ ఆర్థిక శక్తులు. ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో చైనా రెండో స్థానంలో, భారత్ ఐదో స్థానంలో ఉన్నాయి.అయితే భారత్ సాధిస్తున్న 6 శాతం వృద్ధి రేటు, 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 5 ట్రిలియన్ డాలర్ల స్టాక్ మార్కెట్ లాంటి అంశాలు భారత్ 2028కల్లా ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది ప్రపంచంలో అతి పెద్ద రెండు ఆర్థిక వ్యవస్థలైన అమెరికా చైనా ఎలా కలిసి పని చేస్తాయా అని చూస్తున్నప్పుడు.. రెండు, మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిసి ఎలా పని చేస్తాయా అని చూడాల్సిన సమయం వచ్చింది" అని బీజింగ్‌లోని ఉసావా అడ్వైజరీ వ్యవస్థాపకుడు కియాన్ లియు అన్నారు.అయితే ఈ రెండు దేశాల సంబంధాల్లో అనేక సవాళ్లు ఉన్నాయి.2020 జూన్‌లో గాల్వాన్ లోయలో హింసాత్మక సంఘర్షణ, రెండు దేశాల సంబంధాలను గతంలో ఎన్నడూ లేనంత క్షీణ దశకు చేర్చింది.ఇది ఆర్థిక సంబంధాల మీదనే ఎక్కువ ప్రభావం చూపింది. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష విమానాల రాకపోకల్ని నిలిపివేయడం, వీసాలు, పెట్టుబడులు ఆపేయడంతో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం మందగించింది. టిక్‌టాక్ సహా చైనాకు చెందిన 200కి పైగా యాప్‌లను భారత్ నిషేధించింది.పశ్చిమ దేశాల ఆలోచనలకు భిన్నమైన ప్రపంచ దృష్టి కోణాన్ని ప్రదర్శిస్తోన్న షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో పాల్గొనేందుకు మోదీ చైనా వెళ్లారు. ఇందులో భారత్‌తో పాటు చైనా, పాకిస్తాన్, ఇరాన్, రష్యా సభ్య దేశాలు.గతంలో భారత్ ఈ సంస్థ ప్రాధాన్యాన్ని తక్కువగా అంచనా వేసింది.ఈ సంస్థ కొన్నేళ్ల వరకు గుర్తించదగిన ఫలితాలేవీ సాధించలేదని విమర్శకులు చెబుతున్నారు.2025 జూన్‌లో జరిగిన ఎస్‌సీఓ రక్షణ మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ ప్రకటనలో పహల్గాంలో తీవ్రవాదుల దాడిపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడంతో భారత్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది.అయితే దిల్లీ, వాషింగ్టన్ మధ్య సంబంధాలు క్షీణించడంతో భారత్ మళ్లీ షాంఘై సహకార సంస్థ ప్రాధాన్యాన్ని గుర్తించేలా చేసిందని నిపుణులు చెబుతున్నారు.అదే సమయంలో ట్రంప్ సుంకాల దాడితో ఆసియాన్ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల ప్రాధాన్యాన్ని చైనా గుర్తించింది.2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ చివరిసారిగా జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్‌లను కలిశారు. త్వరలో చైనా, భారత్‌తో త్రైపాక్షిక చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు రష్యన్ రాయబార కార్యాలయ అధికారులు తెలిపారు.చైనా తయారీ నైపుణ్యం, భారత్ సేవా రంగ బలాలు, రష్యా సహజ వనరులనుఉపయోగించుకోవడం ద్వారా ఈ మూడు దేశాలు అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చు'' అని బాజపేయీ తన వ్యాసంలో రాశారు.భారత్ ఉత్పత్తి, తయారీ రంగంలో చైనా మీద ఆధారపడుతోంది. ఎందుకంటే భారత్‌లో తయారవుతున్న అనేక వస్తువుల ముడి పదార్థాలు చైనా నుంచే దిగుమతి అవుతున్నాయి. ఆ వస్తువుల మీద దిగుమతి సుంకాలు తక్కువగా ఉండాలని భారత్ ఆశిస్తోంది.చైనా సరఫరా వ్యవస్థలతో ఆగ్నేయాసియా దేశాలు పొందుతున్న ప్రయోజనాలను పొందడంలో భారత్ అనుసరిస్తున్న కఠిన పారిశ్రామిక విధానాలు అడ్డంకిగా మారాయని నిపుణులు చెబుతున్నారు.చైనాతో భారత్ భాగస్వామ్యం కోరుకోవడంలో బలమైన కారణం ఉందని, భారత్ మరిన్ని ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రయత్నిస్తోందని ఆసియా డీకోడెడ్ పరిశోధన సంస్థ వ్యవస్థాపకురాలు ప్రియాంక కిషోర్ అన్నారు.చైనా నుంచి వచ్చే వీసా అభ్యర్థనలను భారత్ త్వరగా ఆమోదించాలి. అప్పుడే ఇది చైనాకు సులభమైన విజయం అవుతుంది. ప్రత్యక్షంగా లేదా పెట్టుబడుల ద్వారా భారత మార్కెట్లలోకి ప్రవేశించాలని చైనా భావిస్తోంది. ఇదే జరిగితే భారత్‌లో తగ్గుతున్న అమెరికన్ పెట్టుబడుల లోటును పూడ్చుకోవచ్చు" అని ప్రియాంక కిషోర్ అభిప్రాయపడ్డారు ."140 కోట్ల మందికి తమ ఉత్పత్తులను అమ్మే అవకాశాన్ని బీజింగ్ స్వాగతిస్తుంది" అని ఆమె చెప్పారు.రెండు దేశాల మధ్య సంబంధాల్లో ఉన్న సంక్లిష్టత దృష్ట్యా ఒక్క సమావేశంలోనే ఏదో అద్భుతం జరిగే అవకాశం లేదు. అలాంటి అద్భుతం కోసం ఈ రెండు దేశాలు ఇంకా చాలా దూరం ప్రయాణించాలి.అయితే చైనాలో మోదీ పర్యటన అందుకు అవసరమైన ప్రారంభాన్ని అందిస్తుంది. అంతే కాకుండా భారత్‌కు ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే సంకేతాన్ని వాషింగ్టన్‌కు పంపిస్తుంది.

## భావి వైద్యులుగా లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేయండి


**వైద్య రంగంలో పరిశోధనలతో సరికొత్త వైద్య పద్ధతులను కనిపెట్టాలీ**
**విద్యార్థుల కృషి, పట్టుదల మరియు అకాడమీ అందించిన మార్గదర్శకత ఫలితంగా ఈ విజయాలు సాధ్యం**
**నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, సెప్టెంబర్ 01 (శ్రీచక్ర): భావి వైద్యులుగా లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేయాలని, వైద్య రంగంలో పరిశోధనలతో సరికొత్త వైద్య పద్ధతులను కనిపెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నీట్ పరీక్షలో మెడిసిన్ సీటును సాధించిన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో చిన్నటేకూరులోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ మెడికల్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది నీట్ లో ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు..ఈ విద్యార్థులందర్నీ కలెక్టర్ శాలువాతో సత్కరించి, అవార్డ్ అందచేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో వైద్యులుగా సమాజానికి సేవ చేయాలని సూచించారు..లాభాపేక్ష లేకుండా పేదలకు సేవలందించాలని సూచించారు.. వైద్య రంగంలో పరిశోధనల వైపు దృష్టి సారించి, మరెన్నో వైద్య పద్ధతులను కనిపెట్టాలని సూచించారు.. విద్యార్థుల కృషి, పట్టుదల మరియు అకాడమీ అందించిన మార్గదర్శకత ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత విద్యలో సీట్లు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులతో పాటు కలెక్టర్ అధ్యాపకులను అభినందించారు. కల్లూరు మండలం చిన్నటేకూరులోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ మెడికల్ అకాడమీ లో అడ్మిషన్స్, సౌకర్యాల గురించి డిసివో, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.. ఈ ఏడాది అకాడమీ నుండి 25 మంది విద్యార్థులు ఐఐటీ, నీట్ 8 మంది విద్యార్థులు ఎంబిబిఎస్ కి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారని డిసిఓ కలెక్టర్ కు వివరించారు..ఈ ఏడాది ఎంబిబిఎస్ సీట్లు సాధించిన సురేంద్ర సాయి గణేష్ వికాస్ కుమార్ ప్రణయ్ బాబు సంతోష్ కుమార్, సాయి కృష్ణ, నితీష్ నాయక్ లను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## సమస్యల పరిష్కారానికి ఆత్మ విశ్వాసంతో మహాదేవుణ్ణి ప్రార్థించుకోవాలి

**కర్నూలు రూరల్ తహసీల్దార్ టి.రమేష్ బాబు**











కర్నూలు, సెప్టెంబర్ 1 (శ్రీచక్ర): సమస్యల పరిష్కారానికి ఆత్మ విశ్వాసంతో మహాదేవుణ్ణి ప్రార్థించుకోవాలని కర్నూలు రూరల్ తహసీల్దార్ టి.రమేష్ బాబు సూచించారు.సోమవారం కర్నూలు నగరం,జిల్లా కలెక్టర్ కార్యాలయం, సమాచార శాఖ భవన్ ప్రాంగణంలో పాత్రికేయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయ వినాయకుణ్ణి ప్రతిష్టించి, నేటికి ఆరవ రోజుకు చేరుకున్నాయి.ఈ నేపథ్యంలో ఆరవ రోజు పూజలకు కర్నూలు రూరల్ తహసీల్దార్ టి.రమేష్ బాబు,ఉమ్మడి ఎపి టూరిజం అధికారి లక్ష్మి నారాయణ,సిటీ కేబుల్ మేనేజర్ ఎస్ కె మహేష్, శ్రీచక్ర దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ డా. కె. హరినాథ రెడ్డిలు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టి.రమేష్ బాబు మాట్లాడుతూ పాత్రికేయులు సైతం పర్యావరణం కాపాడుటలో కృషి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి వినాయకున్ని ప్రతిష్టించడమే కాకుండా దాతల సహకారంతో ఉదయం, సాయంత్రం అల్పాహారం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాలు జరపడం అభినందనీయం అని కొనియాడారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించేలా కృషి చేయాలనీ వారు పిలుపునిచ్చారు. అనంతరం వారికీ పాత్రికేయ ఉత్సవ కమిటీ బృందం శాలువా మోమెంటోలతో ఘనంగా సన్మానం చేశారు. తదనంతరం ఆల్పాహారం వడ్డించారు.ఈ కార్యక్రమంలో కమిటీ బృందం శ్రీనివాసులు, విద్యాసాగర్, మంజునాద్, రామకృష్ణ,విజయ్ కుమార్,అవినాష్,మోహన్, విజయ్ కుమార్,అంజి,కిషోర్,ఇతర పాత్రికేయులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా కోటలో వినాయక నిమజ్జనం..,

**కోట మండలంలోని పలు గ్రామాల్లో వైభవం గా వినాయకుడి నిమజ్జన వేడుకలు...,**
**కోటలో శ్రీ మహాలక్ష్మి విధి, సారంగం వారి విధి, గమళ్లపాళెం, ఆకుతోట దిబ్బ విధి,శ్యామసుందర పురం, శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ, కాలువకట్ట కాలనీ లోవైభవం గా వినాయకుడి నిమజ్జన వేడుకలు...,**
**సారంగం వారి వీధిలో లడ్డు వేలం పాట...,56 వేల రూపాయలకు లడ్డు దక్కించుకొన్న కిన్నెరా హరీష్...,**
**కిన్నెరా హరీష్ కు అభినందనలు తెలిపిన సారంగం వారి వీధి యువత...,**





కోట సెప్టెంబర్ 1 (శ్రీ చక్ర): కోట మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం ఆదివారం వైభవంగా నిర్వ హించారు. మూడు రోజులపాటు పూజలందుకున్న విగ్రహాలను నిమజ్జ నానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా కోట పట్టణం లోని సారంగం వారి వీధిలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం రాత్రివినాయకుడి నిమజ్జనం వైభవంగా నిర్వ హించారు.అనంతరం స్వామి వారిని వైభవం గా అలంకరణ చేసి ట్రాక్టర్ పై కోట వీధుల్లో ఊరేగింపు చేస్తూ మేళ తాళాలు,డప్పుశబ్దాల మధ్య వినాయ కుడిని ఊరేగించారు. విగ్రహాల ముందు చిన్నపిల్లలు, యువ కులు సంతోషాలతో డ్యాన్స్ చేశారు.తెల్ల వారులు గ్రామం మొత్తం ఊరేగింపు చేసి అనంతరం తూపిలిపాళెం లో స్వామివారిని నిమజ్జనం చేశారు.''''''గణేశుడి లడ్డూ రూ.56 వేలు'''''' కోట మండలంలోని కోట గ్రామంలో నీ సారంగం వారి వీధిలో గణేశుడి లడ్డూ వేలంలో రూ.56వేలు పలికింది. సారంగం వారి వీధి వినాయక బృందం ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహంపై ఉంచిన వివిధ పూజా ద్రవ్యాలు వేలం చేపట్టారు. ఇక్కడి లడ్డూను కిన్నెరా హరీష్ అనే యువకుడు వేలంలో కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కిన్నెరా హరీష్ ను యువత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వరదయ్యపాలెంలో మద్యం షాపుల తనిఖీ



వరదయ్యపాలెం,సెప్టెంబర్01(శ్రీచక్ర):రాష్ట్రవ్యాప్తంగా అక్రమ మద్యం అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం వరదయ్యపాలెంలోని పలు మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.చిత్తూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సత్యనారాయణ నేతృత్వంలో ఈ తనిఖీలు జరిగాయి.ఈ తనిఖీల్లో దుకాణాల లైసెన్సులు,స్టాక్ రిజిస్టర్‌లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు మద్యం విక్రయించవద్దని,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు హెచ్చరించారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో చిత్తూరు ఎన్ఫోర్స్మెంట్ హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య,కానిస్టేబుల్ రాజ్ దీప్,విజయ్,గీత పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు వాటంబేటీ చెంగల్ రావు చేతులుమీదుగా పెన్షన్ లు అందజేత



కోట సెప్టెంబర్ 1 (శ్రీ చక్ర): : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు నేత్రత్వంలోని కూటమి ప్రభుత్వ సహకారంతో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం కొత్తపట్నం పంచాయతీలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి గూడూరు నియోజకవర్గ అధ్యక్షులు వాటంబేటీ.చెంగల్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి 5 సంవత్సరాలు పట్టిందనీ కానీ టిడిపి ప్రభుత్వం వచ్చిన రెండు నెలలకు ముందే వెయ్యి రూపాయలు పెంచింది అని పెన్షన్ దారులకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం వాటంభేటీ.చెంగళ్ రావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు,బూత్ కన్వీనర్,కో- కన్వీనర్ కే ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు దామరపు.బాబు ఆధ్వర్యంలో,,, ""'ఇల్లకూరుపాడు లో పెన్షన్ లు అందజేత '



'''కోటసెప్టెంబర్1(శ్రీ చక్ర): కోట మండలంలోని ఇళ్ళకూరుపాడు గ్రామంలో టిడిపి నాయకులు దామరపు. బాబు చేతుల మీదగా సోమవారం పలువురు పెన్షన్ దారులకు నగదును అందజేయడం జరిగింది.అనంతరం టిడిపి నాయకులు దామరపు.బాబు మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు అర్హులైన పింఛన్దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేయడం సంతోషదాయకంగా ఉందన్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ప్రజలకు క్రమ పద్ధతిలో నిర్వర్తిస్తున్నారని తెలియజేశారు.

## దివంగతనేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



కోట సెప్టెంబర్ 1 (శ్రీచక్ర): దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నేడు మంగళవారం ఉదయం 8.30 గంటలకు కోట క్రాస్ రోడ్ లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహము వద్ద నివాళాలు అర్పిస్తారని వైసీపీ మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి తెలిపారు.కావున ఈ కార్యక్రమంలో అందరూ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు అందరూ రావాలని కోరారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, సెప్టెంబర్ 01 (శ్రీచక్ర): సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకాంక్షించారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రతిష్టించిన పరిపాలనా గణపతిని దర్శించుకుని జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో సత్సంకల్పంతో అమలు చేస్తున్న సంస్కరణల ద్వారా జిల్లా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, ఏఓ శివరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 1 (శ్రీచక్ర): నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా తెలుపుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, టిపిఆర్ఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీల్లో ఇందిరాగాంధీ నగర్ నందు తమ గృహాలకు తమ నివాస గృహాలకు కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని స్థానికులు బి.రేఖ, కళ్యాణ్, జి.నాగరాజు విన్నవించారు. ఎఫ్‌సిఐ కాలనీ శ్రీశైల దేవస్థాన ఉద్యోగుల కాలనీ డ్రైనేజీ కాలువలు, రహదారులు నిర్మించాలని స్థానికులు అశోక్ గౌడ్, రాజేష్, మల్లికార్జున, తదితరులు కోరారు. స్టాంటన్ వాసవి నగర్ నందు తాగునీటి పైప్‌లైన్ లీకవ్వుతుందని, మరమ్మత్తు పనులు చేపట్టాలని కె.సుధాకర్ రెడ్డి కోరారు. శ్రీనివాస్ నగర్ నందు సిసి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎస్.జాలుద్దీన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంలో కేపియస్ ముందుంటుంది

### వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష





కర్నూలు, సెప్టెంబర్ 1 (శ్రీచక్ర): మానవత్వం చాటడంలో, దాతృత్వం, సామాజిక సేవా కార్యక్రమాల్లో కర్నూలు ప్రగతి సమితి (కేపియస్) ఎల్లప్పుడూ ముందుంటుందని వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష అన్నారు. కర్నూలుకు చెందిన నవాజ్ ఖాన్ కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ సమయంలో కేపియస్ తరఫున సుమారు రెండున్నర నెలలపాటు వైద్యులతో సమన్వయం చేస్తూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెసులుబాటు కల్పించడంలో కేపియస్ కీలక పాత్ర పోషించింది. ఇటీవల నవాజ్ ఖాన్ పూర్తిగా కోలుకున్నారు.ఈ సందర్భంగా నవాజ్ ఖాన్ కుటుంబ సభ్యులు ఆదివారం బిర్లా కాంపౌండ్‌లోని కేపియస్ కార్యాలయంలో శ్రీహర్షను కలసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకున్న చెఫ్ రాఘువ్ను శ్రీహర్ష పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ..ప్రజా పోరాట కార్యక్రమాల్లోనే కాకుండా మానవత్వం, దాతృత్వం, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా కేపియస్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. సాటి మనిషికి సాయం చేసినప్పుడు కలిగే అనుభూతి, సంతృప్తి వర్ణనాతీతమన్నారు. కార్యక్రమంలో కేపియస్ సభ్యులు సి. శ్రీనివాసులు, హరినాథ్, మధు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్

### పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్





కర్నూలు, సెప్టెంబర్ 01(శ్రీచక్ర): కూటమి ప్రభుత్వం కు ప్రజల సుఖ సంతోషాలు ముఖ్యమని అందుకే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ అన్న ప్రశంస తెచ్చుకున్నదని వాణిజ్యం, పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సందర్భంగా పేర్కొన్నారు. సోమవారం ఉదయం కొత్తపేటలోని క్లస్టర్ 12 మంగలి వీధిలో మంత్రి టి. జి. భరత్ 15 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు విచారించి పెన్షన్ల పంపిణీ చేశారు. మంత్రి ప్రస్తుత ప్రభుత్వం ఏ విధంగాపని చేస్తున్నది అన్న విషయాలు వారిని ప్రశ్నించగా వారు మేము ఈ ప్రభుత్వంలో చాలా సంతోషంగా ఉన్నామన్న విషయం తెలియజేశారు. ఈ కూటమి ప్రభుత్వం ఒకటో తారీకు సెలవు దినమైనప్పుడు పెన్షన్ ను ఒక రోజు ముందుగానే అందజేస్తుందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెయ్యి రూపాయల మొత్తాన్ని ఒకటేసారి పెంచి 4000 ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని అమలు చేసి సూపర్ హిట్ అన్న ప్రశంస తెచ్చుకుందని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు వారి వీధిలో ఉన్న సమస్యలను మంత్రి ముందుకు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా వారు కరెంటు పోల్ లు పాతవి అయిపోయాయి అని,తీగలు క్రింద కుఉండి చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయని వాటిని మార్చాలని కోరారు.మంత్రి సమాధానమిస్తూ కర్నూలు పట్టణంలో ఇప్పటివరకు 200 ఎలక్ట్రికల్ పోళ్లను మార్పించడం జరిగిందని ఇక్కడ కూడా మార్పు చేయిస్తానని, ఒక ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమాన్ని త్వరలో చేపడతామని తెలిపారు. మురుగు కాలువలు నీటి ప్రవాహం సరిగా లేదని తెలుపగా కొత్తగా కాలువల నిర్మాణం మీ కోరిక పైనే నిర్మించడం జరిగిందని కొంతమంది కాలువ నీరు తమ ప్రాంతం గుండా వెళ్లడానికి ఇష్టపడడం లేనందున ఇటువంటి సమస్యలు వస్తున్నాయని వీటిని వెంటనే సరి చేస్తామని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఒక చిన్నారి, కార్తికేయ ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఉత్తరం వ్రాసినది ఇంకా సొమ్ము రాలేదని వారు కోరగా మంత్రి వెంటనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారికి తెలిపి ఆలస్యానికి కారణమైన విషయం కనుక్కోమని చెప్పారు. కొంతమంది మహిళలు టిడ్ కో గృహాలు ఇంకా కేటాయించలేదని గుర్తు చేయగా డిసెంబర్ నాటికి టిడ్ కో గృహాలు కేటాయించేలాగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇంకా 20 సంవత్సరాలు రాష్ట్రంలో పరిపాలన చేయగలిగితే అద్భుతాలు సృష్టించబడతాయని, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని మంత్రి టి.జి. భరత్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ మాట్లాడుతూ...ప్రజలు మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ,డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో సెప్టెంబర్ మాసంలో 2,39,256 మందికి రూ.103.88 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

### లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, సెప్టెంబర్ 01 (శ్రీచక్ర): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద సెప్టెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 256 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.88 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక ఖండేరి వీధిలో జయ లక్ష్మన్న, రోహిణి కుమార్, జయరాం రెడ్డి, రంగస్వామి, చంద్రశేఖర్, శ్రీలత లకు వృద్ధాప్య పెన్షన్, కాంతా మణి కి ఒంటరి మహిళ పెన్షన్, అబ్దుల్ అజిద్, షఫీ ఉల్లా, సౌమ్య లకు వికలాంగుల పెన్షన్, సైక్ ఆలిమా, లక్ష్మీకాంతమ్మ లకు వితంతువు పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ జిల్లా కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వారు నివాసం ఉంటున్న ఇళ్ళు సొంతమా లేదా అద్దెకు ఉంటున్నారా అని అడిగి తెలుసుకొని అద్దె ఇళ్లు అయినట్లయితే ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు..తనకు అంగవైకల్యం ఉందని, పెన్షన్ శాంక్షన్ చేయించాలని ఒక మహిళ కలెక్టర్ దృష్టికి తీసుకొని, ఆమె దరఖాస్తు తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

### రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్





కర్నూలు, సెప్టెంబర్ 01 (శ్రీచక్ర): రైతులకు ఎల్లప్పుడూ అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఉల్లి రైతులతో రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి రైతులు తీసుకొచ్చిన దిగుబడులను పరిశీలించి వారితో మాట్లాడారు. ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామస్తులు ఆంజనేయులు, ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామస్తులు చిన్న నరసన్న, గోనెగండ్ల మండలం ఆల్వాల్ గ్రామస్తులు రామాంజనేయులు మొదలగు రైతులతో వారు పండించిన ఉల్లిని పరిశీలించి వారితో వారి దిగుబడులు ఏ విధంగా వచ్చినది అడిగి తెలుసుకున్నారు వారు ఎంత ఖర్చు పెడితే ఎంత ఉల్లి దిగుబడి వచ్చినది వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడు తూ అధిక వర్షాల వల్ల పంట నష్టం చాలా ఉన్నదని, దిగుబడి తగ్గిపోయినదని కావున మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇంకా సాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ వారితో మాట్లాడుతూ గత మూడు రోజులుగా రైతులు తమ ఉల్లి పంటను కర్నూలు మార్కెట్ యార్డుకు తీసుకురావడం, వారు పడుతున్న ఇబ్బందులను గమనించడం జరిగిందని వెంటనే అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి ఈ విషయం తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు అండగా నిలబడాలని నిశ్చయించినదని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని క్వింటాలుకు 1200 రూపాయలు చొప్పున మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆదేశించి ఈరోజు నుండి కొనుగోలు ప్రారంభించినట్లు మంత్రి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడకూడదని, నష్ట పోకూడదు అన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్వతహాగా ముందుకు వచ్చి కేజీ 12 రూపాయలు చొప్పున కొనడానికి నిశ్చయించి ఈ రోజు నుండి కొనుగోలు ప్రారంభించిందని రైతులకు తెలియజేశారు. ఇటువంటి మంచి పనులు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని, ఇది కేవలం ఆయనకే సాధ్యం అని మంత్రి టి.జి. భరత్ రైతులకు తెలియజేశారు. రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోటానికి అధికారులతో సహకరించాలని, మెత్తబడిన ఉల్లిని వేరు చేయాలని కోరారు. రైతులు తమ ఆధార్ కార్డును, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఈపాస్ రిసిప్ట్ మొదలగునవి అధికారులకు ఇచ్చినట్లు అయితే ఒక వారం లోపల మీ ఉల్లి డబ్బులు మీ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడుతాయని కావున రైతులు సహకరించాలని మంత్రి కోరారు. ఈ పర్యటనకు కడప జేడీ మార్కెటింగ్ రామాంజనేయులు, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య,కర్నూలు మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోల్కొండ హజ్మత్ బీ, వైస్ చైర్మన్ శేషగిరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మరియు కార్పొరేటర్ పరమేష్ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలి

### వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించండి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, సెప్టెంబర్ 01 (శ్రీచక్ర): ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలని, వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ప్రజల సంతృప్త స్థాయిలు పెరిగేలా అర్జీల పరిష్కారం ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించే సమయంలో అర్జీ దారునితో వ్యక్తిగతంగా మాట్లాడితే నాణ్యతగా పరిష్కారం ఉంటుందని సూచించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీల నాణ్యతను ఆడిట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 12, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, హౌసింగ్ పీడీ, డి ఆర్ డి ఏ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డి కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్టీఆర్ భరోసా పేదలకు ఆసరా:మంత్రి సుభాష్

### దేశంలో అధిక పింఛన్లు ఇచ్చేది కూటమి ప్రభుత్వం ఒక్కటే





కాజులూరు, సెప్టెంబర్ 1( శ్రీచక్ర)నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారులు , కూటమి శ్రేణులతో కలిసి నియోజకవర్గంలో పలుచోట్ల పింఛన్లు పంపిణీ చేశారు. ఈమేరకు సోమవారం నియోజకవర్గంలో కాజులూరు మండలం జగన్నాదగిరి గ్రామంతోపాటు ,వెల్ల, జల్లి పేట, కమ్మవారి సావరం, ముచ్చుమిల్లి తదితర గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు, జగన్నాధగిరి సొసైటీ చైర్ పర్సన్ కొండమూరి సత్యనారాయణ ,బిజెపి ఎంపీటీసీ సభ్యురాలు కొప్పన లక్ష్మి,ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# యూరియా ఇస్తారా.. బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకోమంటారా?



వనపర్తి : ప్రజాపాలనలో యూరియా కోసం రైతులు ప్రాణాలు ఫణంగా పెట్టాల్సిన దుస్థితి నెలకొంది. ఒక్క యూరియా బస్తాకోసం యుద్ధమే చేయాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. తాజాగా వనపర్తి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు యూరియా కోసం ఆత్మ హత్యా యత్నానికి సిద్ధపడ్డాడు. వారం రోజులుగా యూరియా కోసం ప్రయత్నించినా ఇప్పుడు.. అప్పుడు అంటూ కాలయాపనతోనే సరికావడంతో విసిగి వేసారిన యువకుడు యూరియా కోసమే ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టాడు.గణపురం మండల కేంద్రానికి చెందిన బిక్కి చెన్నకేశవులు అనే యువకుడు తన పొలానికి యూరియా వేసుకోవడం కోసం వారం రోజుల నుంచి ప్రయత్నిస్తున్నాడు. స్థానికంగా ఉన్న సింగిల్ విండో కార్యాలయం అధికారులు రెండు మూడు రోజుల తర్వాత ఏరియా వస్తుందని చెప్పుకుంటూ వచ్చారు.చివరకు సోమవారం కూడా కార్యాలయం ముందు భారీ జన సందోహంతో రైతులు యూరియా కోసం నిలబడటంతో నిరాశ చెందిన యువకుడు సింగిల్ విండో కార్యాలయం మొదటి అంతస్తు పైకి వెళ్లి ఏరియా ఇవ్వకపోతే దూకి ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడున్న రైతులు ఇతరులు యువకుడికి నచ్చజెప్పి కిందికి దింపే ప్రయత్నం చేశారు. ఎలాగైనా యూరియా బస్తా ఇప్పిస్తామంటూ అక్కడున్నవారు సర్ది చెప్పడంతో బలవంతంగా యువరైతు కిందికి దిగినట్లు సమాచారం.

# కాళేశ్వరం జలాలతో అమరవీరుల స్తూపానికి జలాభిషేకం

కరీంనగర్ సెప్టెంబర్ 01కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పాలనను ఆపేసి, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి, ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని, కక్షపూరిత రాజకీయాలతో ప్రజలకు మేలు జరగదఅన్నారు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల ప్రకారం.. నేడు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి కరీంనగర్ లోయర్ మానేరు నది నుండి కాళేశ్వరం జలాలను సేకరించారు. అనంతరం అక్కడనుండి నేరుగా మార్కెట్ రోడ్ లో గల అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని అమరవీరుల స్థూపానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జై కేసీఆర్ జై జై కేసీఆర్.. కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు.. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్నమ్మ అనిల్ కుమార్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరదాయనని తెలంగాణ ప్రజల రైతాంగానికి అన్నపూర్ణగా నిలిచిందన్నారు.అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ దురుద్దేశంతోనే కెసిఆర్ పేరును అప్రతిష్టపాలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేవలం రెండు పిల్లల్లో మాత్రమే పగుళ్లు వచ్చాయని.. వాటిని మరమ్మతులు చేపట్టకుండా.. ఒకసారి విజిలెన్స్ కమిషన్ ఇంకోసారి ఎన్డిఎస్ఏ అని, ఘోష కమిటీలని.. అనేక కమిటీల కమిషన్ల పేరుతో విచారణకు ఆదేశించి కాళేశ్వరం ప్రాజెక్టును అపవిత్రం చేశారని.. ఇలాంటి చర్యల ద్వారా తెలంగాణ అమరవీరుల ఆత్మలు గోషిస్తున్నాయని.. వారి ఆత్మలు శాంతించాలని తెలంగాణ అమరవీరుల స్థూపాలకు .కాళేశ్వరం నీళ్లతో జిల్లా అభిషేకం చేసినట్టు తెలిపారు. ప్రభువు కాలంలో కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారులకు వస్తుందని. వచ్చిన వెంటనే ప్రాజెక్టును మరమ్మతులు చేసి తెలంగాణ రైతన్న గారికి నీళ్ల అందిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలను ఆపి.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి దిశగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.ఆర్.ఎస్.వి జిల్లా అధ్యక్షులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత – మహేష్ గౌడ్ , కొత్తపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ లు జంగిలి ఐలెందర్ యాదవ్ , గందె మాధవి – మహేష్ , కోల సంపత్ రెడ్డి, దిండిగాల మహేష్, కర్ర సూర్య శేఖర్ , నేతి రవివర్మ,చీటీ రాజేందర్ రావు ,మైనారిటీ నగర అధ్యక్షులు మీర్ షౌకత్ ఆలీ , బిఆర్ఎస్ నాయకులు నయీం, నారదాసు వసంత రావు ,శాతవాహన యూనివర్సిటీ విద్యార్థి ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్ , నగర విద్యార్థి అధ్యక్షులు బొంకూరి మోహన్, ఆరే రవి గౌడ్, గంటల రేణుక, కర్రె పావని,చేతి చంద్ర శేఖర్ ,ఒడ్నాల రాజు, అఫ్రోజ్, ఒడ్నాల శ్రీహర31? తదితరులు పాల్గొన్నారు .

# మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశం

### పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ¯ సెప్టెంబర్ 1, )మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశమని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తాం.మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్ లలో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట జిల్లా షీటీమ్ బృందాలు:బాలికలు, మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే.ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 8/2025) ఆగష్టు నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు:సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా.జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా?ఈవిటీజర్స్ 40 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి, 40 ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.హాట్స్పాట్ 55,షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 310 సార్లు సందర్శించడం జరిగింది.షీ టీమ్స్ 61,వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్ల వారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.

ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్దిపేట భరోసా సెంటర్.మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు జులై నెలలో 19 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 15, కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించ44?కోవాలని మహిళలకు సూచించారు.

# పేదింటి ఆడపడుచులకు అండ కల్యాణ లక్ష్మి : డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు, సెప్టెంబర్ 01 : పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి పథకం అండ అని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాసీల్దార్



నరేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 66 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసి మాట్లాడారు. గురుకుల పాఠశాలలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన సొంత నిధుల నుండి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కుంభం చెన్నారెడ్డి, మిరియాల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి విజేందర్ రెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కుంభం చెన్నారెడ్డి, మందుల బీరప్ప, ఆరేళ్ల సైదులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు అందుకున్న జన్నె యుగేందర్

### చిట్యాల వాసి జాతీయస్థాయి అవార్డు తీసుకోవడంతో అభినందిస్తున్న మండల ప్రజలు

జయశంకర్ భూపాలపల్లి. సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన జన్నె యుగేందర్ భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డును ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్, సినిమా రంగానికి చెందిన సీనియర్ హాస్యనటులు జనార్ధన్ రావు (జెన్నీ) చేతుల మీదుగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో జరిగిన జాతీయ సమావేశంలో ఈ అవార్డు అందుకున్నట్లు జన్నె యుగేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత జన్నె యుగేందర్ మాట్లాడుతూ కళా రంగంలో విశిష్ట సేవలు అందించడం, అంటరానితనం, కుటుంబ నియంత్రణ, విద్య వైద్యం, సేంద్రియ వ్యవసాయం, నిరక్షరాస్యత, ఆడపిల్లల పైన వివక్ష,, బృహనా హత్యలు, ఆశ, ఎయిడ్స్ మొదలగు అంశాల మీద పాటలు ,నాటకాల ద్వారా ప్రజలను చైతన్యపరిచే కళాజాత కార్యక్రమాలు చేయడం జరిగింది కరోనా సమయంలో స్వచ్ఛందంగా యుగేందర్ కళాబృందం ద్వారా కరోనా పైన అవగాహన కల్పించడం జరిగింది రవీంద్రభారతిలో నాటకాల ప్రదర్శలు షార్ట్ ఫిలిమ్స్ అలాగే మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆట పాటలతో ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ రావడం కోసం తన వంతు పాత్ర పోషించడం జరిగింది అలాగే అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను, భావ జాలాన్ని , ముందుకు తీసుకుపోవడంలో చేసిన కృషి ఎనలేనిది వివిద సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గొని రాష్ట్ర సాదనలో తనదైన ప్రతిభ కనపర్చడం, గుర్తించి భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు మారుమూల చిట్యాల మండలం నుండి జాతీయ స్థాయి అవార్డును తీసుకోవడం పట్ల మండల ప్రజలు జన్నె యుగేందర్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.=

# ఎల్బీ నగర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

ఎల్బీనగర్ సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ప్రధాని నరేంద్రమోడి తల్లి గురించి బీహార్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ చేసిన అవమాన కరమైన వాక్యాలను తీవ్రంగా కండిస్తు ఎల్బీనగర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ప్రజాస్వామ్యం మీద రాజ్యాంగం మీద నమ్మకం లేదని అన్నారు.. వచ్చే 30 సంవత్సరాల కాలం పాటు బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంటుందని అనేక సర్వేలు చెప్తున్నాయి అని అన్నారు.. నరేంద్ర మోడీని ప్రపంచ దేశాలు సైతం నరేంద్ర మోడీ పాలనను మెచ్చుకుంటున్నాయని తెలిపారు.. నరేంద్ర మోడీకి ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూడలేక నరేంద్ర మోడీ కుటుంబం పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.. ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయాకులంటూ హెచ్చరించారు.. రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారన్నారు..భూ వివాదంలో ఇరువు వర్గాల మధ్య ఒకరిపై ఒకరూ గొడ్డలతో దాడి,

# ఒకరు మృతి, మరో ముగ్గురికి గాయాలు.

రంగారెడ్డి సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం పరిధిలో ఓ భూ వివాదంలో గొడ్డలితో దాడి చేసుకున్న చఇరువర్గాలు.గుడ్డేటి బాలరాజ్(36) అనే వ్యక్తి పై దాడి జరగడంతో తీవ్ర గాయలతో జరుగగా ఇబ్రహీంపట్నంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు, ఈ దాడి మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి, పరిస్థితి విషమంగా ఉంది, వీరంతా దండుమైలారం గ్రామానికి చెందిన ఒక్కే కుటుంబానికి చెందిన వారే. ఇరువర్గాల మధ్యన ఘర్షణలో గాయపడ్డ వాళు ళ, మంజుల, ప్రమీల, పావని మరొక వ్యక్తికి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తుంది. మృతుడి సోదరుడు ఈ విషయంపై గతంలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుని ప్రమేయంతోనే ఈ ఘటన జరిగిందని తీవ్రస్థాయిలో ఆరోపణ.ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి మృతదేహాన్ని సొంత గ్రామం దండు మైలారం తరలించే క్రమంలో మృతుడి బంధువులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

# గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలి : గంజి మురళీధర్

కట్టంగూర్, సెప్టెంబర్ 01 : గ్రామాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, పెంజర్ల సైదులు అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం పార్టీ ఆధ్వర్యంలో కట్టంగూర్ డిప్యూటీ తాసీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మురుగు కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో కంపు వాసన కొడుతూ ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో శిథిలమైన రోడ్లకు మరమ్మతులు చేయించి పాత బావులను పూడ్చాలని కోరారు.కట్టంగూర్‌లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్య అందించాలని, అదేవిధంగా కట్టంగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు సేవలందించేదిగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చిలుమల రామస్వామి, జాల అజనేయులు, శాఖ కార్యదర్శి గదపాటి సుధాకర్, పెంజర్ల కృష్ణ, మాజీ సర్పంచ్ రెడ్డిమల్ల భిక్షం, ప్రజా సంఘాల నాయకులు చిలుముల కృష్ణయ్య, నంద్యాల అంతి రెడ్డి, చింత ఎల్లయ్య, చెరుకు యాదగిరి, పన్నాల సర్వయ్య పాల్గొన్నారు.



# త్రిశూల వ్యూహంలో పవన్

విజయవాడ, సెప్టెంబర్ 1,జనసేన ఫ్యూచర్ రాజకీయాల గురించి తన అంతరంగాన్ని బయటపెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. అందుకు టైమ్ ఫిక్స్ చేసుకున్నారు. కేవలం తనకు దశాబ్దంపాటు సమయం ఇవ్వాలని పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు.ఇంతకీ పవన్ అసలు టార్గెట్ వైసీపీ అని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. చీటికి మాటికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ కార్యకర్తలను ఒక్కటే కోరుతున్నారు. దశాబ్దంపాటు కూటమి బంధం బలంగా ఉంటుందని చెబుతున్నారు. దశాబ్ద కాలం తనకు సమయం ఇవ్వాలని, మిమ్మల్ని నాయకులుగా, దేశ నిర్మాణంలో కీలక వ్యక్తులుగా తీర్చిదిద్దే బాధ్యత తనది అని చెప్పుకొచ్చారు. ఈలోగా ఏపీలో అభివృద్ధి ఒక లెవల్‌కి వస్తుందన్నది కొందరు నేతల మాట. పార్టీ కూడా బలంగా తయారు అవుతుందని, అప్పుడు సొంతంగా



పోటీ చేయాలన్నది జనసేనాని ఆలోచనగా చెబుతున్నారు. ఈ దశాబ్దం పాటు రాజకీయాలు ఏవిధంగా ఉంటాయన్నది కూడా వివరించారు. దసరా తర్వాత 'త్రిశూల్' కార్యక్రమం మొదలుపెడుతున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా ఆ కార్యక్రమం ఉండబోతుందని వెల్లడించారు. మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్ దిశగా అడుగులు వేస్తున్నారు. గ్రామం మొదలు నియోజకవర్గం, పార్లమెంటు, జిల్లా, రాష్ట్ర స్థాయి బలమైన శక్తిగా పార్టీని ఎదిగించాలన్నది జనసేన ఆలోచన. బాధ్యతలు మోయడంలో కుటుంబాన్ని విస్మరించానని, సినిమాలపై సరిగా దృష్టి పెట్టలేదన్నారు పవన్ కల్యాణ్. అన్నీ వదిలేశానేమో కానీ జన సైనికులు, వీర మహిళలపై సంపూర్ణ దృష్టి పెట్టానన్నారు. దాని ఫలితం దేశంలో ఘనమైన విషయం సాధించామన్నారు. 100 శాతం విజయం సాధించడమంటే ఆశామాషీ కాదన్నారు. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తానన్నారు. దేశ నిర్మాణం కోసం, బలోపేతం కోసం కలిసి అడుగులు వేద్దామన్నారు. అన్నట్లు జనసేన సభకు జాతీయ పార్టీ లుక్ వచ్చింది. పార్టీ కార్యక్రమం కోసం జనసేన కార్యకర్తలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా తరలి వచ్చారు. ఒడిషా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. వారిలో కర్ణాటక కార్యకర్తలు ఆ రాష్ట్ర జెండాను తీసుకొచ్చారు. జనసేన జెండాలతో కలిపి ఆ జెండాను ప్రదర్శించారు. దీంతో పవన్ కల్యాణ్ ఆ జెండాతో పాటు కండువాలను తెప్పించుకుని మెడలో వేసుకుని జెండాను ఊపారు. దీంతో సభ జరుగుతున్న ప్రాంతం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మనం బలహీనపడితే ఏపీలో మళ్లీ అరాచక పాలన వస్తుందని చెప్పకనే చెప్పారు. అందువల్లే కూటమి దశాబ్దంపాటు సాగాలన్నారు. అందుకే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం అవసరమని నొక్కి వక్కానించారు. భాగస్వామ్య పక్షాలతో సమస్యలు తలెత్తితే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. గడచిన ఐదేళ్లు తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా ఏనాడూ కేంద్రం సహాయం కోరలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం: పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా త్రిశూల్ కార్యక్రమం. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తాను.

# కోనసీమలో ట్రాన్స్ ఫర్మర్ల మాయం

కాకినాడ, సెప్టెంబర్ 1, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ట్రాన్స్‌కోలో అవినీతి రాజ్యమేలుతోంది. లైన్‌మెన్లు, సిబ్బంది ప్రతీ పనిలోనూ మామూళ్లను దండుకోవడంలో నిమగ్నమవుతున్నారన్న ఆరోపణలపై అధికారులు చేపట్టిన విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.. టిడ్కో భవనాల వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 ట్రాన్స్ఫార్మర్లనే లేపేసి ఆపై అక్కడ ఎందుకు పనికి రాని డొక్కు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టారని ఆరోపణలున్నాయి. దర్యాప్తు ప్రారంభించిన అధికారులు ఒక్కొక్కటి వెలికి తీస్తున్నారు. అయితే తవ్వే కొద్దీ ట్రాన్స్‌కో సిబ్బంది అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.. దీంతో ఇప్పటికే ఇద్దరు లైన్‌మెన్లపై చర్యలు చేపట్టిన అధికారులు ఇంకా ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురిపై విచారణ చేపట్టారు.అమలాపురం పురపాలక పరిధిలోని సుమారు 1300 కుటుంబాలకు బోడసకుర్రు గ్రామంలో టిడ్కో భవనాలను నిర్మించి ఇచ్చింది ప్రభుత్వం ఇక్కడ లో విద్యుత్తు సరఫరా నిమిత్తం సుమారు 24 ట్రాన్స్ఫార్మర్లను అప్పట్లో ఏర్పాటు చేశారు. ఇవి పూర్తి నాణ్యతతో కూడిన టాటా సంస్థకు చెందిన ఫైవ్ స్టార్ రేటింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు.. అయితే వీటిని తొలగించి వాటి స్థానంలో పాతకాలపు ఎందుకు పనికి రాని స్టెప్‌డౌన్ ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టుచప్పుడు కాకుండా బిగించి వాటిని అమ్మేసుకున్నారన్న ఆరోపణల మధ్య దర్యాప్తు చేపట్టారు అధికారులు.. అయితే ఇక్కడ తొలగించిన వాటిని ఆక్వాచెరువులకోసం అమ్మేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.. అయితే దీనిపై మరింత సమగ్ర విచారణ చేపట్టి బాద్యులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు..అనధికార లే అవుట్లు నుంచి అక్రమ ఆక్వా చెరువుల వరకు అక్రమాలకు తెరతీశారు సిబ్బంది.. ప్రభుత్వ నిభందనలు ఇది అక్రమమని తెలిసినా కూడా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసి భారీగా డబ్బులు తీసుకున్న ఉదంతాలు బయటకు వచ్చాయి.. ముమ్మిడివరంలోని అనాతవరం వద్ద ఓ అనధికార లేఅవుట్‌లో రమేష్ అనే లైన్‌మేన్ మూడు విద్యుత్తు స్తంభాలను నిలబెట్టడమేకాదు వాటికి కండకర్లను ఏర్పాటు చేసి ఆపై ట్రాన్స్‌ఫార్మర్ బిగించాడు. దీనికోసం సదరు లే అవుట్ దారునుంచి భారీ స్థాయిలో డబ్బులు తీసుకుని ఈ అక్రమాలకు పాల్పడ్డాడు. అయితే దీనిపై ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు సదరు లైన్‌మేన్ రమేష్‌ను సస్పెండ్ చేశారు.అనధికార లే అవుట్లుకు, అక్రమ ఆక్వాచెరువులకు అడ్డగోలు కనెక్షన్లుతో దండుకోవడమే కాక ప్రతీ పనికి లంచాలు డిమాండ్ చేస్తున్న కామనగరువుకు చెందిన మరో లైన్‌మేన్ పినిపే శ్రీనుపై రూ.20 వేలు డిమాండ్ చేశాడని అధికారులకు పిర్యాదు అందింది.. సదరు లైన్‌మేన్‌పై అనేక అవినీతి ఆరోపణలు రాగా ఇతన్ని గతంలో సస్పెండ్ చేశారు. తీరప్రాంతాల్లో ఆక్వాచెరువుల వద్ద అడ్డగోలుగా అక్రమ విద్యుత్తు కనెక్షన్లు వచ్చేలా చేసి భారీ స్థాయిలోఅక్రమార్జన చేశాడన్న ఆరోపణలు ఇతనిపై ఉన్నాయి. కామనగరువు పంచాయితీ పరిధిలో లైన్‌మేన్‌గా పనిచేస్తున్న శ్రీను భారీ స్థాయిలో అక్రమార్జన చేశాడన్న ఆరోపణలపై విచారణ జరుగుతోంది.. ఇదేవిధంగా అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విద్యుత్తుశాఖలో లంచం లేదనిదే ఏపని జరడం లేదని పలువురు ఫిర్యాదులు చేయడంలపై జిల్లాలోని పలువురు ట్రాన్స్‌కో ఏఈలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

# వాహనదారులకు ఆర్టీఏ మెసేజ్ లు

విజయవాడ, సెప్టెంబర్ 1, "ఏపీలోని వాహనదారులకు ముఖ్యమైన గమనిక.. మీకు డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ) ఉందా.. అయితే వెంటనే అందులోని మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి. ఆధార్ ధ్రువీకరణ ద్వారా సెల్ ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి.." అంటూ ఏపీ రవాణా శాఖ నుంచి వాహనదారులకు మెసేజులు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఎవరికి వారే వ్యక్తిగతంగా ఈ పని చేసుకోవచ్చని.. ఇందుకోసం పోర్టల్‌ను సందర్శించాలని రవాణాశాఖ సంక్షిప్త సందేశాలు పంపిస్తోంది. ఆ పోర్టల్‌లో ఆర్సీ, లైసెన్సు వివరాలను మొబైల్ నంబరుతో అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తోంది.ఇదంతా ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం పరివాహన్ సేవ అనే పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. అన్ని రాష్ట్రాల రవాణాశాఖ సేవలను ఇందులోకి మారుస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రవాణా శాఖ సేవలు ఈ ప్రగతి.ఓఆర్‌జీలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందులోని వివరాలను కూడా పరివాహన్‌లోకి మార్చారు. అయితే కొన్ని డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ల వివరాలు అప్‌డేట్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇలాంటి వాటిని వాహనదారులు సొంతంగా ఆధార్ ధ్రువీకరణ ద్వారా అప్‌డేట్ చేసుకోవాలని రవాణా శాఖ సూచిస్తోంది.మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలనుకుంటే వాహనదారులు ముందుగా పరివాహనసేవాస్ అనే పోర్టల్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత పరివాహన్ పేజీలోకి వెళ్లాలి. ఆ పేజీలో పలు రకాల సేవలు ఉంటాయి. అందులో ఏదో ఒక సేవ పైన క్లిక్ చేయగానే అప్‌డేట్ యువర్ మొబైల్ నంబర్ అంటూ స్క్రీన్ మీద వస్తుంది. ఇందులో వాహన్, సారథి అంటూ క్యూఆర్ కోడ్లు, వెబ్‌సైట్ లింకులు దర్శనమిస్తాయి. మొబైల్‌లో అప్‌డేట్ చేసుకునే వారు.. ఖీఖీ కోడ్ స్కాన్ చేసి అప్ డేట్ చేసుకోవచ్చు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్ ద్వారా అయితే లింక్‌లను క్లిక్ చేసి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక వాహన్, సారథి రెండింటిలోనూ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది.వాహన్‌లో అయితే.. వాహనాల ఆర్సీలను మొబైల్ నంబర్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్, ఛాసిస్, ఇంజిన్ నంబర్ల వివరాలను నింపి.. ఆర్సీలోని వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. వ్యాలిడేట్ మీద క్లిక్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఆధార్ కార్డు నంబరు, ఆధార్ కార్డులో ఉన్నట్టుగానే పేరు నమోజు చేయాలి. మొబైల్ నంబరు నమోదు చేసి వెరిఫై మీద క్లిక్ చేయాలి. దీంతో మొబైల్ నంబరు.. ఆర్సీకి లింక్ అవుతుంది. అప్పటికే మొబైల్ నంబర్ లింక్ చేసినవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు.మరోవైపు సారథిలో అయితే డ్రైవింగ్ లైసెన్సులను మొబైల్ నంబర్‌తో అప్‌డేట్ చేసుకోవాలి. డ్రైవింగ్ లైసెన్సు నంబరు, పుట్టినరోజు, ఇతరత్రా వివరాలు నమోదు చేయాలి. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. ఆధార్ కార్డు వివరాలు ఎంటర్ చేస్తే.. ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ బటన్ నొక్కితే.. డ్రైవింగ్ లైసెన్సు వివరాలు మొబైల్ నంబర్‌తో లింక్ అవుతాయి. ఇలా చేస్తే భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ బదిలీ సులువుగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు

# తాడిపత్రికి పెద్దిరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 1, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మరోసారి నియోజకవర్గంలోకి అడుగు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తనను తాడిపత్రి నియోజకవర్గంలోకి అడుగు పెట్టేందుకు పోలీసులు అనుమతించాలని కోరుతున్నారు. ఇప్పటి వరకూ తాను తాడిపత్రికి వెళ్లితీరతానని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చెబుతున్నారు. ఆయన హైకోర్టుకు వెళ్లారు. అక్కడ సింగిల్ బెంచ్ తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతించినా తర్వాత డివిజన్ బెంచ్ కు పోలీసులు వెళ్లారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళితే శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశముందని చెప్పడంతో డివిజన్ బెంచ్ పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతిని నిరాకరించింది. గతంలో ఇచ్చిన సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై స్టే విధించింది.



తాడిపత్రిలో టీడీపీ, వైసీపీ పార్టీల మధ్య ఒక విధంగా ఘర్షణ వాతావరణం నెలకొంది. తాడిపత్రి నియోజకవర్గంలోకి వెళ్లేందుకు తనను అనుమతించకపోవడంపై పెద్దారెడ్డి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలో ఉండి పోలీసులను అడ్డం పెట్టుకుని తనకు అడ్డుకుంటున్నారని పెద్దారెడ్డి ఆరోపిస్తున్నారు. గత ఎన్నికల్ల తనకు కూడా తాడిపత్రి ప్రజలు ఓట్లు వేశారన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. తాను తన సొంత ఇంటికి వెళ్లేందుకు అనుమతిని కూడా ఇవ్వకుండా పోలీసులతో కుమ్మక్కై ఈ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందన్న ఆరోపణలను ఆయన నేరుగా చేస్తున్నారు. ఈ సమయంలో పెద్దారెడ్డి సుప్రీంకోర్టు ఉత్తర్వులతో రెండు, మూడు రోజుల్లో తాడిపత్రికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు అయితే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే ఆయన బాధితులే అడ్డుకుంటారని హాట్ కామెంట్స్ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి అనేక అరాచకాలు, అక్రమాలు చేశాడని, గత ప్రభుత్వంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి కోమటికుంట్లలో 180 ఎకరాలు ఆక్రమించుకున్నాడని, తాడిపత్రి అంటే తమకు ఒక దేవాలయం, తాడిపత్రి ప్రజలు తమకు దేవుళ్ళని అంటున్నారు. తాడిపత్రికి మంచి చేశాం కాబట్టే 40 ఏళ్లుగా ప్రజలు తమ కుటుంబాన్ని ఆశీర్వదిస్తున్నారని, గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. మొత్తం మీద మరోసారి తాడిపత్రి టెన్షన్ పోలీసులకు ఇబ్బందికరంగా మారనుంది.

# మరణాల మిస్టరీ...

## 5 నెలల్లో 30 మంది..

గుంటూరు, సెప్టెంబర్ 1, గుంటూరు రూరల్ మండలంలోని తురకపాలెం గ్రామాన్ని వరుస మరణాలు భయపెడుతున్నాయి. 5 నెలల వ్యవధిలో సుమారు 30 మంది చనిపోయారు. దీనిపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం కాస్త వైద్యాధికారులకు తెలియడంతో.. ప్రస్తుతం వైద్య బృందాలు గ్రామంలో పర్యటిస్తున్నాయి. అలానే ఎపిడిమిక్ బృందంతోపాటు గుంటూరు మెడికల్ కాలేజీకి చెందిన వైద్యబృందం కూడా ప్రస్తుతం గ్రామంలో పర్యటిస్తోంది. మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లిన వైద్య బృందం.. బాధితు కుటుంబ సభ్యుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ మరణాలకు కారణం దోమకాటా.. లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో కూడా పరిశోధిస్తున్నారు. బ్లడ్ టెస్ట్, నీటి పరీక్షల ఫలితాలు వస్తే.. ఈ వరుస మరణాలకు కారణం తెలిసే అవకాశం ఉందని భావిస్తున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ.. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న వారు ఉన్నట్లుండి అనారోగ్యానికి గురవుతున్నారు. అలాంటి వారిని ఆస్పత్రులకు తరలించినా ప్రయోజనం లేకుండా పోతుందని బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించారు. వరుస మరణాలకు కారణం తెలియక గ్రామస్తులు భయపడుతున్నారు. అలానే గ్రామస్తులు చనిపోవడానికి కొత్త వైరస్ లేదా బ్యాక్టీరియా కారణమా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఈ సమస్య మీద దృష్టి సారించింది. సమస్యకు కారణాలు తెలుసుకునేందుకు శుక్ర, శని వారాల్లో.. ఎపిడిమిక్ సెల్ ద్వారా గ్రామంలో సర్వే నిర్వహించారు. అది ఇంకా కొనసాగుతుంది. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి.. ఎలా చనిపోయారు.. మృతి చెందడానికి ముందు వారు ఎదుర్కొన్న అనారోగ్య సమస్యల గురించి పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకుంటున్నారు. ముందస్తు జాగ్రత్తగా వ్యాధి అనుమానిత కుటుంబ సభ్యుల నుంచి రక్తనమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. అలానే గ్రామంలో మంచినీటి నమూనాలను కూడా సేకరించి టెస్ట్ చేస్తున్నారు.చనిపోయిన వారిలో కొందరు దోమ కాటు వల్ల అనారోగ్యం బారిన పడ్డారని బాధిత కుటుంబ సభ్యుల తెలిపారు. దోమ కుట్టిన దగ్గర బొబ్బలు వచ్చాయని... అనంతరం వారు చనిపోయారని తెలిపారు. అలానే చనిపోయిన వారిలో కొందరికి చీప్ లిక్కర్ అలవాటు కూడా ఉందని తేలిసింది. చనిపోయిన వారిలో ఎవరి మీద అయిన దీని ప్రభావం ఏమైనా ఉందా అనే అంశాన్ని నిర్ధారించాల్సి ఉంది.

# పశ్చిమ గోదావరి జిల్లాలో వినాయక నిమజ్జనంలో అపశృతి

## - నలుగురు మృతి

నరసాపురం ,మండలంలోని తూర్పు తాళ్లు గ్రామంలో ఈవన వారి మెరకలో ఆదివారం రాత్రి ఊరేగింపులో ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ దూసుకురావడంతో నలుగురు మృతి చెందారు. తిరుమల నరసింహామూర్తి (35), కడియం దినేష్ (9), ఈవన సత్యనారాయణ (58), గురుజు మురళి (38) ప్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం నరసాపురం ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ మృతి చెందారు. కంచర్ల ప్రసాద్ (26) తీవ్ర గాయాలయ్యాయి. ప్రసాద్ ను మెరుగైన వైద్యం కోసం పాలకొల్లు ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రన్నది ప్రాథమిక సమాచారం గా ఉంది.

# మన సీఎం కోసం తహ తహ...

## చంద్రన్నలో ఎంత మార్పు..

తిరుపతి, సెప్టెంబర్ 1,సాధారణంగా రాజకీయాల్లో కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. సోషల్ మీడియా వచ్చాక నేతలు ప్రజలతో మమేకమైన తీరుపై తెగ ప్రచారం నడుస్తోంది. వైసిపి హయాంలో ఐపాక్ స్క్రిప్ట్ ప్రకారం నటీనటులు వచ్చేవారు. జగన్ పర్యటనల సమయంలో ఎలివేషన్ ఇచ్చేవారు. అయితే మొన్నటి జగన్ జైలు సందర్శన సమయంలో.. ఓ పదేళ్ల లోపు బాలిక అద్భుతంగా నటించడం.. తరువాత అది ఐ ప్యాక్ స్క్రిప్టు అని తేలడం కూడా వైసీపీని మరింత పలుచన చేసింది. ఇటీవల ఓ దివ్యాంగుడు మాదిరిగా వైసీపీ కార్యకర్త పింఛన్ తొలగించారంటూ చెప్పడం.. ఆయన దివ్యాంగుడు కాదని తేలడం కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసింది. తద్వారా గతంలో జగన్ ప్రజలతో మమేకం సమయంలో కూడా ఫేక్ అని అందరూ భావిస్తున్నారు. అయితే ఏపీ సీఎం చంద్రబాబు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. సామాన్య జనాలతో ఆయన మమేకం అవుతున్న తీరు మాత్రం ఆకట్టుకుంటోంది. ఎక్కడ ఫేక్ అని అనిపించేలా.. నిరూపించే పరిస్థితి లేకుండా సామాన్యులతో.. తనదైన సహజ రీతులతోనే చంద్రబాబు మమేకం అవుతున్నారు. చంద్రబాబు ఇప్పుడు సోషల్ మీడియాలో సైతం ఎలివేట్ అవుతూ వస్తున్నారు.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీనవ్యాంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజల మధ్య ఎక్కువగా తిరిగారు. కానీ భద్రతాపరమైన కారణాలు, పాలనాపరమైన ఒత్తిడి నేపథ్యంలో ఆయన ఎక్కడికి వెళ్లినా.. తన పనులు చూసుకుని వెనుతిరిగేవారు. ప్రజలతో మాట్లాడే వారు కానీ.. అంతగా ఇంటరాక్షన్ కాలేకపోయేవారు. అయితే గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రయత్నించారు. కానీ అదంతా కృత్రిమమేనని విమర్శలు వచ్చాయి. ఒకటి రెండు ఘటనలు కూడా వెలుగులోకి రావడంతో అది నిజమేనని ఎక్కువమంది నమ్ముతున్నారు.అయితే అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఘన విజయం సాధించారు చంద్రబాబుగత అనుభవాల దృష్ట్యా ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. వారితో కలిసి.. వారి పక్కనే కూర్చుని.. వారితో ముచ్చటించేందుకు ప్రయత్నిస్తున్నారు. అది కూడా చాలా చనువుగా ఉంటున్నారు. మన సీఎం అనుకునే స్థాయిలో అందరితో మమేకం అవుతున్నారు. ప్రతి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని.. పేదల ఇంట ఎక్కువగా గడుపుతున్నారు. వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నారు. జిల్లాల సందర్శనకు వెళ్ళినప్పుడు ప్రైవేటు ఆటోలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తోటి ప్రయాణికులతో ముచ్చటిస్తున్నారు. అయితే ఈ విషయంలో చంద్రబాబు మారిన తీరు చూస్తుంటే ప్రతి ఒక్కరికి ముచ్చట వేస్తోంది. తమ కుటుంబ సభ్యుడని భావన వచ్చేలా చేస్తోంది.గతంలోనే కుప్పంకు కృష్ణా జలాలను తీసుకెళ్లే ప్రయత్నం చేశారు చంద్రబాబు. అయితే దానిని కొనసాగిస్తే చంద్రబాబుకు క్రెడిట్ దక్కుతుందని భావించారు జగన్మోహన్ రెడ్డి. ఆ ఈర్షతోనే ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. కర్నూలుకి న్యాయ రాజధాని పేరుతో ఓట్లు దండుకునేందుకు సిద్ధపడ్డారు. కానీ ఆ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేస్తే సీమ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవచ్చు అన్న ఆలోచన చేయలేకపోయారు. వై నాట్ కుప్పం అంటూ చంద్రబాబు రాజకీయ పతనానికి పరితపించారే తప్ప.. వారికి నీరు ఇచ్చి ప్రజల అభిమానాన్ని పొందవచ్చు అన్న ఆలోచన చేయలేకపోయారు జగన్మోహన్ రెడ్డి. కేవలం ఈర్ష్య అనే అంశం జగన్మోహన్ రెడ్డికి ఆ పని చేయనివ్వలేదుఇప్పుడు చంద్రబాబుగురించి ఆలోచన చేస్తున్నారు రాయలసీమ ప్రజలు. ఎందుకంటే శ్రీశైలం నుంచి 700 కిలోమీటర్ల దూరం ప్రయాణించి.. కృష్ణా జలాలు శుక్రవారం కుప్పం కు చేరుకున్నాయి. దశాబ్దాలుగా కృష్ణమ్మ కోసం ఎదురుచూస్తున్న రాయలసీమ ప్రజలు ఈ దృశ్యాన్ని చూసి పులకించుకుపోయారు. తమ ఊర్ల మధ్య నుంచి కాలువలో మారుతున్న కృష్ణానది జలాలను చూసి ఆనందంతో పరవశించిపోయారు. రాయలసీమ జిల్లాల్లో టిడిపి కూటమి పార్టీల కార్యకర్తల సందరికి అవధులు లేకుండా పోయాయి. ఈ ఒక్క ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. పది లక్షల మందికి తాగునీరు కూడా అందనుంది ఈ ప్రాజెక్టు ద్వారా.. ఒకవైపు తెలంగాణ నుంచి అభ్యంతరాలు, మరోవైపు జగన్ ఈర్ష్య.. ఇవన్నీ చంద్రబాబులో పట్టుదల పెంచాయి. ఆయనకు ఎనలేని గుర్తింపు తీసుకొచ్చేలా చేశాయి.

# ఒక నెల ముందే ఇంటర్ పరీక్షలు

విజయవాడ, సెప్టెంబర్ 1, ఏపీలో ఇంటర్ బోర్డు సంస్కరణలకు సిద్ధపడుతోంది. ముఖ్యంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పరీక్ష వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు నిర్ణయించింది. సాధారణంగా ఇంటర్ పరీక్షలు అంటేనే మార్చిలో నిర్వహిస్తూ వస్తుంటారు. కానీ ఈసారి మాత్రం ఫిబ్రవరిలోనే నిర్వహించాలని నిర్ణయించడం విశేషం. సీబీఎస్ఈ తో పాటు స్టేట్ సిలబస్ కు సంబంధించి ఒక నెల ముందుగానే పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించడం విశేషం. ఫిబ్రవరిలోనే పరీక్షలు పూర్తిచేసి.. ఏప్రిల్ నుంచి కొత్త అకడమిక్ ఈయర్ ప్రారంభించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే తరగతులు ప్రారంభించిన సంగతి తెలిసిందే.పరీక్ష విధానంలో కూడా సమూల మార్పులు తీసుకురానుంది ఇంటర్ బోర్డు. మొదట సైన్స్ విద్యార్థులకు గ్రూప్ సబ్జెక్టులతో పరీక్షలు ప్రారంభం అవుతాయి. రోజుకు ఒక్క సబ్జెక్టు పరీక్ష ఉంటుంది. గతంలో ఎంపీసీ అభ్యర్థులకు ఏదైనా సబ్జెక్టు పరీక్ష ఉన్నప్పుడు.. అదేరోజు బైపిసి, ఆప్స్ గ్రూపుల వారికి ఇతర సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించేవారు. ఇప్పుడు మాత్రం ఎంపీసీ అభ్యర్థులకు గణితం పరీక్ష ఉంటే.. ఆరోజు ఆ సబ్జెక్టు ఒక్కటే ఉంటుంది. మరోవైపు ఎం బైపీసీ గ్రూపును తీసుకురావడంతో ఎంపీసీ విద్యార్థులు సైతం జీవశాస్త్రం చదివే అవకాశం వచ్చింది. అందుకే ఒకరోజు ఒకే పరీక్ష పెట్టారు.



# స్పోర్ట్స్ న్యూస్

# కేంద్రమంత్రి కుమారుడికి క్రికెట్ బోర్డు పగ్గాలు.. పిన్నవయస్కుడిగా రికార్డు..?




రాజకీయ నాయకుల వారసులు క్రికెట్‌లో పెత్తనం చెలాయించడం చూస్తున్నాం. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు జై షా బీసీసీఐ కార్యదర్శి నుంచి ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్ కుర్చీపై కూర్చోబోతున్నాడు. రాష్ట్రస్థాయి బోర్డుల్లోనూ పలువరు రాజకీయ పెద్దల కుమారులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. తాజాగా కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కుమారుడు మహనార్యమణ్ సింధియా మధ్యప్రదేశ్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. గత పదేళ్లుగా వీళ్ల కుటుంబ సభ్యులే ఎంపీ క్రికెట్‌ను శాసిస్తున్నారు. ఇప్పుడు మూడోతరం ప్రతినిధిగా మహనార్యమణ్ బాధ్యతలు చేపట్టనున్నాడు.మధ్యప్రదేశ్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా మహనార్యమణ్‌ను సోమవారం సభ్యులు ఎన్నుకున్నారు. ఎంపీసీఏ బాస్‌గా 29 ఏళ్ల సింధియా ఏకగ్రీవంగా ఎంపికైనట్టు చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రోహిత్ పండిట్ వెల్లడించాడు. దాంతో.. అత్యంత చిన్నవయసులోనే బోర్డు పగ్గాలు చేపట్టిన సింధియా సరికొత్త చరిత్ర లిఖించాడు.68 ఏళ్ల ఆ రాష్ట్ర క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యంకాని రికార్డును మహనార్యమణ్ సొంతం చేసుకున్నాడు. గత మూడేళ్లుగా మహనార్యమణ్ మధ్యప్రదేశ్ క్రికెట్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. 2022లో అడు జీడీసీఏ ఉపాధ్యక్షుడిగా.. ఎంపీసీఏ జీవితకాల సభ్యుడిగా ఎంపికయ్యాడు. ఇంతకుముందు వీళ్ల తాత మధ్వవ్‌రావు సింధియా .. ఆ తర్వాత జ్యోతిరాదిత్య సింధియా ఎంపీసీఏ అధ్యక్షులుగా సేవలందించారు.

# స్లాప్‌గేట్ వీడియోపై తొలిసారిగా మౌనం వీడిన హర్భజన్ సింగ్..!

## మాజీ ఆఫ్ స్పిన్నర్ రియాక్షన్ ఇదే..!

క్రికెట్ అత్యంత వివాదాస్పదమైన ఘటనల్లో ఒకటైన స్లాప్ గేట్ వీడియో ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీ బయటపెట్టారు. ఐపీఎల్ 2008 సీజన్‌లో బౌలర్ శ్రీశాంత్‌ను సీనియర్ ప్లేయర్ అయిన హర్భజన్ సింగ్ చెంపదెబ్బ కొట్టిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఘటన జరిగిన చాలారోజుల తర్వాత లలిత్ మోదీ ఈ వీడియోను బయటపెట్టారు. ఈ వీడియోను బయటపెట్టడంపై పలువురు మండిపడ్డారు. తాజాగా హర్భజన్ సింగ్ సైతం స్పందించాడు.




'బాలీవుడ్ ఇన్‌స్టంట్ పేజీ'లో మాట్లాడుతూ.. 18 సంవత్సరాల నాటి వీడియోను ఇప్పుడు బయటకు తీసుకురావడం తప్పని.. కొందరి స్వార్థపూరిత ఉద్దేశంతోనే ఇలా జరిగిందని పేర్కొన్నారు.ప్రజలంతా ఈ ఘటనను మరిచిపోయారని.. ఇప్పుడు మళ్లీ వాటిని గుర్తు చేశారని విమర్శించారు. ఆ రోటు జరిగిన ఘటనపై తాను చాలా సిగ్గుపడుతున్నట్లుగా హర్భజన్ గతంలో చాలాసార్లు చెప్పాడు. శ్రీశాంత్‌ను చెంపదెబ్బ కొట్టినందుకు చాలా సందర్భాల్లో క్షమాపణలు చెప్పాడు. ప్రస్తుతం ఇద్దరి మధ్య పరిస్థితి సాధారణంగానే ఉన్నది. కానీ, లలిత్ మోదీ సోషల్ మీడియాలో 18 ఏళ్ల నాటి వీడియోను విడుదల చేయడంతో మళ్లీ ఆ ఎపిసోడ్ క్రికెట్ అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు. దీనిపై హర్భజన్ స్పందిస్తూ.. 'జరిగిన దానికి నేను బాధపడ్డాను. ఒక తప్పు జరిగింది. దానికి చింతిస్తున్నాము. అవును, ఆ వీడియో వైరల్ అయింది. ఇది దురదృష్టకర సంఘటన. నేను తప్పు చేశానని చాలాసార్లు చెప్పాను. మనుషులు తప్పులు చేస్తారు. నేను కూడా ఒకటి చేశాను. నన్ను క్షమించమని గణేశుడిని ప్రార్థించాను' అని మాజీ సిన్నర్ చెప్పుకొచ్చాడు.2008 ఐపీఎల్‌లో 'స్లాప్ గేట్' తర్వాత హర్భజన్‌ను 11 మ్యాచ్‌ల పాటు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, శ్రీశాంత్ భార్య భువనేశ్వరి సైతం వీడియోను బయటపెట్టడంపై తీవ్రంగా మండిపడ్డారు. 'ఇది అమానవీయం, అనాగరికం, సిగ్గుచేటు. అందరి దృష్టిని ఆకర్షించేందుకు చేసిన చౌకబారు చర్య. మా కుటుంబం, పిల్లలు మళ్లీ బాధాకరమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకోవాల్సి వచ్చింది' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి మ్యాచ్ రిఫరీ ఫరూక్ ఇంజినీర్ సైతం వీడియో విడుదల చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వీడియో ఎప్పటికీ బయటకు వస్తుందని తాను ఊహించలేదన్నారు. సీనియర్ క్రికెట్ విశ్లేషకుడు హర్ష భోగ్లే సైతం తన అభిప్రాయం వెల్లడించారు. ఆ సమయంలో బీసీసీఐ, ఐపీఎల్ టోర్నీ ఇమేజ్, ఆటగాళ్ల ఇమేజ్‌ను దెబ్బతీయకుండా ఉండేందుకు వీడియోను బహిర్గతం చేయలేదన్నారు.

# ఒలింపిక్స్ పతకమే టార్గెట్.. రైజింగ్ షూటర్ తనిష్క్



హైదరాబాద్: తెలంగాణ యువ షూటర్ తనిష్క్ మురళీధర్ నాయుడు టాప్ షూటర్‌గా ఎదుగుతున్నాడు. ఈ హైదరాబాదీ క్రీడాకారుడు తాజాగా ముగిసిన ఆసియా జూనియర్స్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో రెండు పతకాలు సాధించాడు. ఒలింపిక్స్‌లో పతకమే టార్గెట్‌గా తనిష్క్ తన ట్యాలెంట్‌కు పదును పెడుతున్నాడు. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఆసియా షూటింగ్ పోటీల్లో అతను 25 మీటర్ల స్టాండర్డ్ పిస్తోల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు సాధించాడు. గత రెండేళ్ల నుంచి టాప్ ఫామ్‌లో ఉన్న ఆ షూటర్ ఇప్పుడు ఒలింపిక్స్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాడు. ప్రస్తుతం జూనియర్ స్థాయిలో ఆడుతున్న అతను.. త్వరలోనే సీనియర్స్ కేటగిరీలోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు.హైదరాబాద్‌లో ఉన్న ఒలింపిక్ షూటర్ గగన్‌నారంగ్ అకాడమీలో తనిష్క్ శిక్షణ పొందుతున్నాడు. గన్ ఫర్ గ్లోరీ అకాడమీ నుంచి తనిష్క్ రాటుదేలుతున్నాడు. ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించడమే కాదు.. ఆ మెగా ఈవెంట్‌లో దేశానికి పతకాన్ని తీసుకురావాలన్న కాంక్షతో ట్రైనింగ్ తీసుకుంటున్నట్లు తనిష్క్ చెప్పాడు. నమస్తే తెలంగాణతో మాట్లాడిన తనిష్క్.. ఇటీవల ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్ ఫలితంపై సంతోషం వ్యక్తం చేశాడు. తన ప్లానింగ్, ప్రిపరేషన్ గురించి అతను వెల్లడించాడు. చాలా నిలకడగా, ఫోకస్డ్‌గా షూటింగ్ ప్రాక్టీస్ కొనసాగిస్తున్నట్లు తనిష్క్ తెలిపాడు.ఖేలో ఇండియా, ప్రాజెక్టు లీప్ ప్రస్తుతం స్పాన్సర్‌షిప్ కల్పిస్తున్నాయన్నాడు. మునుముందు మరింత ప్రోత్సాహం లభిస్తే, షూటింగ్ ఫీల్డ్‌లో మరిన్ని పతకాలు గెలవడం ఖాయమని తనిష్క్ చెప్పాడు. తనిష్క్ తండ్రి శ్రీనివాస్ రావు. ఆయన భారతీయ నౌకాదళంలో పనిచేసి రిటైర్ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న రక్షణశాఖకు చెందిన డిజైన్ ఇంజినీర్ శాఖలో పనిచేస్తున్నారు. షూటర్ తనిష్క్ తల్లి అనురాధ. ఆమె ఇంటిపని చూసుకుంటూ.. కుమారుడిని తీర్చిదిద్దుతున్నారు. తనిష్క్‌కు అన్నిరకాలుగా ఆమె మనోధైర్యాన్ని ఇస్తున్నారు.

# వుమెన్స్ వరల్డ్ కప్-2025 విజేతకు భారీగా ప్రైజ్‌మని ప్రకటించిన ఐసీసీ..!

త్వరలో ప్రారంభం కానున్న ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్-2025 విజేతకు భారీ ప్రైజ్‌మనీ ఇవ్వనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. ఈసారి చాంపియన్‌గా నిలిచే జట్టుకు ఏకంగా 4.48 మిలియన్ డాలర్లు (సుమారు రూ.39.55కోట్లు) ఇవ్వనున్నట్లు వెల్లడించింది. గత ఎడిషన్‌లో ప్రైజ్‌మనీ 1.32 మిలియన్ డాలర్లు (రూ.11.65కోట్లు) ప్రైజ్‌మనీ కంటే దాదాపు నాలుగు రెట్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ 13వ ఎడిషన్‌లో మొత్తం ఎనిమిది జట్లు బరిలోకి దిగనున్నాయి.ఈ టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ 13.88 మిలియన్ యూఎస్ డాలర్ల (సుమారు రూ.122.5కోట్లు). ఇది 2022లో న్యూజిలాండ్‌లో జరిగిన చివరి ప్రపంచ కప్ (3.5 మిలియన్ డాలర్లు అంటే రూ. 31 కోట్లు) కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ఈ ప్రైజ్‌మనీ 2023 మెన్స్ ప్రపంచ కప్ (10 మిలియన్ డాలర్లు అంటే రూ. 88.26 కోట్లు) కంటే కూడా ఎక్కువ కావడం విశేషం. 2023లో మెన్స్ వన్డే ప్రపంచ కప్ విజేత జట్టు ఆస్ట్రేలియాకు రూ.33.31 కోట్ల ప్రైజ్‌మనీ అందుకోగా.. రన్నరప్‌గా నిలిచిన భారత్‌కు రూ.16.65 కోట్లు దక్కాయి. మహిళల వన్డే ప్రపంచ కప్ విజేత మొత్తం దీని కంటే చాలా ఎక్కువ. అయితే, ఐసీసీ వుమెన్స్ వరల్డ్ కప్ ప్రైజ్‌మనీ పెంచడం వెనుక ప్రధాన ఉద్దేశం వుమెన్స్ క్రికెట్‌కు సైతం ప్రజాదరణ కల్పించడంతో పాటు పరుషులతో పాటు సమానంగా గౌరవం ఇవ్వడమే.ఈ సారి వుమెన్స్ వరల్డ్ కప్‌లో విజేత జట్టుకు 4.48 మిలియన్ డాలర్లు (రూ.39.55 కోట్లు) ఇవ్వనుండగా.. రన్నరప్‌గా నిలిచే జట్టుకు 2.24 మిలియన్ డాలర్లు (రూ.19.77 కోట్లు) ఇవ్వనుంది. ఇక సెమీఫైనల్‌లో ఓడిన పోయిన జట్లకు ఒక్కొక్కరికి 1.12 మిలియన్ డాలర్లు (రూ.9.89 కోట్లు) ఇస్తారు. గ్రూప్ దశలో గెలిచిన జట్లకు ఒక్కో మ్యాచ్‌కు 34,314 డాలర్లు (రూ.30.29 లక్షలు).. ఐదు, 6వ స్థానాల్లో నిలిచే జట్లకు రూ.62లక్షల వరకు.. 7వ, 8వ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ. 24.71లక్షలు.. టోర్నీలో పాల్గొనే అన్ని జట్లకు రూ. 22లక్షలు ఐసీసీ ఇవ్వనుంది. ఈ ఏడాది ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్‌కు భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్నారు. భారత్‌లోని గౌహతి, ఇండోర్, నవీ ముంబయి, విశాఖపట్నం, శ్రీలంక కొలంబోలోని ఐదు వేదికల్లో జరుగుతాయి.ఐసీసీ అధ్యక్షుడు జై షా ప్రైజ్‌మనీ పెంచడాన్ని మహిళల క్రికెట్ దిశగా ఓ చారిత్రాత్మక ముందడుగుగా అభివర్ణించారు. ఈ ప్రకటన మహిళల క్రికెట్ ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని.. ప్రైజ్‌మనీ నాలుగు రెట్లు పెరుగడంతో క్రీడ దీర్ఘకాలిక వృద్ధికి తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. మహిళా క్రికెటర్లు క్రికెట్‌ను వృత్తిగా కొనసాగించిన సమయంలో.. పురుషులతో సమాన గౌరవం, అవకాశాలు లభిస్తాయని నమ్మకంగా ఉండాలని ఐసీసీ సందేశం ఇస్తుందని స్పష్టం చేస్తుందన్నారు. ఈ మార్పు రాబోయే తరం మహిళా క్రీడాకారులు, అభిమానులకు స్ఫూర్తినిస్తుందని.. ప్రపంచవ్యాప్తంగా మహిళా క్రికెట్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళుతుందని ఐసీసీ పేర్కొంది.




# కివీస్ బ్యాటర్ సుడిగాలి సెంచరీ.. చరిత్రలోనే మొదటి క్రికెటర్‌గా..

కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో మరో అరుదైన రికార్డు నమోదైంది. సెయింట్ లుయిస్ కింగ్స్ ఓపెనర్. న్యూజిలాండ్ ఆటగాడు టిమ్ సీఫర్ట్ మెరుపు వేగంతో బ్యాటింగ్ చేశాడు. బార్బుడా ఫాల్కన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లీగ్ చరిత్రలోనే అత్యంత వేగంగా సెంచరీ సాధించాడు. 40 బంతుల్లో సెంచరీ చేసిన సీఫర్ట్.. 53 బంతులు ఎదురుకొని 10 ఫోర్లు, 9 సిక్సుల సాయంతో 125 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో సీఫర్ట్ చేసిన సెంచరీ లీగ్ చరిత్రలోనే అత్యంత వేగమైన సెంచరీ మాత్రమే కాగా.. కరేబియన్ లీగ్‌లో రెండో అత్యధిక స్కోర్ కూడా కావడం విశేషం. 2019లో జరిగిన సీజన్‌లో బ్రాండన్ కింగ్.. గయానా అమెజాన్ వారియర్స్‌కు ఆడుతూ బార్బడోస్ ట్రైడెంట్స్‌పై అజేయమైన 132 పరుగులు చేశాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఫాల్కన్స్ ఆమిర్ జాంగూ (56), షకీబ్ అల్ హసన్ (61) చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. అనంతరం 205 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన లూసియా కింగ్స్ సీఫర్ట్ చెలరేగిపోవడంతో 17.5 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.



# ప్రపంచ రికార్డు సమం చేసిన కుర్రాడు.. అన్ని వికెట్లు అలాగే..



క్రికెట్‌లో రికార్డులు సృష్టించడానికి వయస్సుతో, అనుభవంతో సంబంధం లేదు. ఈ మధ్యకాలంలో.. యువ క్రికెటర్లే ఎక్కువగా సంచలనాలు సృష్టిస్తున్నారు. తాజాగా దులీప్ ట్రోఫీలో 21 ఏళ్ల కుర్రాడు ఆడిన తొలి మ్యాచ్‌లోనే ప్రపంచ రికార్డును సమం చేశాడు. ట్రోఫీలో ఈస్ట్ జోన్‌కి ప్రాతినిథ్యం వహిస్తున్న మానిషి తొలి ఇన్నింగ్స్‌లోనే ఆరు వికెట్లు పడగొట్టాడు. నార్త్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఘనతను సాధించాడు.ఇక మానిషి తీసిన ఈ 6 వికెట్లు ఎల్‌బిడబ్ల్యూ రూపంలోనే రావడం మరో విశేషం. ఈ కారణంగానే అతని పేరిట ప్రపంచరికార్డు సమోదైంది. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో మానిషికి ముందుకు కేవలం ఐదుగురు మాత్రమే ఓ ఇన్నింగ్స్‌లో ఆరుగురిని ఎల్‌బిడబ్ల్యూ చేశారు. వీరందరూ విదేశీయులే కాగా, ఈ ఘనత సాధించిన తొలి భారత క్రికెటర్‌గా మానిషి నిలిచాడు. మార్క్ ఇలాల్(1995), చమింద వాస్ (2005), తబిష్ ఖాన్ (2012), ఓలీ రాబిన్సన్ (2021), క్రిస్ రైట్‌తో (2021) కలిసి ప్రపంచ రికార్డును సమం చేశాడు. దీంతో మానిషిపై ఐపిఎల్ ఫ్రాంఛైజీలు దృష్టి సారించే అవకాశం ఉంది.

# పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?



ఒక ప్రాకృతిక ఆహారం, దీని వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తేలికైన ఆహారంగా గుర్తించబడుతూ, జీర్ణ వ్యవస్థను శుభ్రపరచడం, శరీరానికి తేమను అందించడం వంటి గుణాలను కలిగి ఉంటుంది. అయితే, కొందరు పొట్లకాయ తిన్న తర్వాత కొన్ని ఆహారాలను తినటం వల్ల అసౌకర్యాలు లేదా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు పాల ఉత్పత్తులు పొట్లకాయను తిన్న వెంటనే పాలు లేదా పాలతో తయారైన పదార్థాలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావచ్చు. పొట్లకాయలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల పాలతో కలిసినప్పుడు అసౌకర్యం కలుగుతుంది. “ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు” సిట్రస్ ఫ్రూట్స్ నిమ్మకాయ, సీతాఫలం, మామిడిపండు వంటి పండ్లు పొట్లకాయ తిన్న వెంటనే తీసుకోవడం మంచిది కాదు. ఈ ఆహారాలు పొట్లకాయ జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించి, అమ్లత్వాన్ని పెంచుతాయి. మాంసం – పెరుగు జీర్ణ సమస్యలతో బాధపడే వారికి పొట్లకాయ తిన్న వెంటనే మాంసం, పెరుగు తినడం ప్రమాదకరమని చెబుతారు. వీటిలో రుచికి ఉపయోగించే మసాలాలు పొట్లకాయలోని తేలికతను తగ్గిస్తాయి. పొట్లకాయ తిన్న తర్వాత మజ్జిగ లేదా అత్యంత పులుపు కలిగిన పదార్థాలు తినడం వల్ల గ్యాస్ సమస్యలు రావచ్చు. దీనివల్ల జీర్ణ వ్యవస్థకు ఇబ్బంది కలుగుతుంది. “హబీణజీతీ జూజీబితివనిబిబ: షుగర్ పేషెంట్స్‌కు ఈ ఫ్రూట్స్ యమ డేంజర్.. తినేముందు ఒక్కసారి ఆలోచించండి..” దుర్భాషలాడారంటూ కొడాలి నానిపై మహిళ ఫిర్యాదు ।బీ జీర్ణ సమస్యలు పొట్లకాయ తిన్న వెంటనే పైపైన గానీ, లోపల గానీ సమతుల్య ఆహారం తీసుకోకపోతే గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ఆహారాలను పొట్లకాయతో కలిపి తింటే శరీరంలో రసాయన ప్రక్రియలు సమతుల్యత కోల్పోయి జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. పొట్లకాయ తక్కువ ఉష్ణోగ్రత కలిగిన ఆహారం కాబట్టి, దీని తర్వాత అధిక ఉష్ణోగ్రత కలిగిన ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేయదు. సురక్షితమైన ఆహార సూచనలు పొట్లకాయ తిన్న తర్వాత కొద్దిగా తేలికైన ఆహారం తీసుకోవాలి. పప్పు సారాలు, తక్కువ మసాలా ఉన్న కూరలు తీసుకోవడం ఉత్తమం, పొట్లకాయ తిన్న తర్వాత తక్కువగా నీరు తాగడం మంచిది. కానీ అధిక తేలికపాటి పిండిపదార్థాలు రోటీలు, ఉప్మా వంటి తేలికపాటి ఆహారాలు తినడం వల్ల శరీరానికి మంచి పోషణ దొరుకుతుంది. పొట్లకాయ తిన్న తర్వాత ఏ ఆహారాన్ని తినాలో, ఏది మానుకోవాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలో జీర్ణ ప్రక్రియల సమతుల్యతను ఉంచడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. పై సూచనలు పాటించడం ద్వారా పొట్లకాయ తినడం వల్ల కలిగే పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు

# బియ్యం కడిగిన నీళ్ళు పారబోస్తున్నారా? ఇవి తెలుసుకోండి!


చాలామంది బియ్యం కడిగిన నీళ్లను పారబోస్తూ ఉంటారు. అయితే బియ్యం కడిగిన నీళ్లు పారబోయడం కంటే ఆ నీటిని ఉపయోగించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్లల్లో బోలెడన్ని పోషకాలు ఉంటాయని ముఖ్యంగా బీ విటమిన్, ఈ విటమిన్, ఫాస్ఫరస్, పొటాషియంతో పాటు కొద్దిపాటి గంజి కూడా ఉంటుందని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళతో బోలెడు ప్రయోజనాలు బియ్యం కడిగిన నీళ్లను ఉపయోగించడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని, ఇది మన జుట్టుకు కూడా మంచి ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. మన ప్రధాన ఆహారమైన అన్నం వండేందుకు బియ్యాన్ని కడిగినప్పుడు ఆ కడిగిన నీటిని సహజంగా మనం పారబోస్తాము .అయితే అలా పారబోయకుండా ఆ నీటిని మళ్లీ మనం ఉపయోగించుకోవడం వల్ల లాభాలు చేకూరుతాయి. “నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి” జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ముఖ్యంగా మన జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ఉపయోగపడతాయి.బియ్యం కడిగిన నీళ్లల్లో ఉండే అమైనో ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజాలు మన జుట్టు సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తాయి. శుభ్రంగా తల స్నానం చేసిన తర్వాత జుట్టు పైన బియ్యం కడిగిన నీళ్లను పోసి మసాజ్ చేసుకుంటే అందులో ఉండే పోషకాలు మన జుట్టు కుదుళ్ళకు అందుతాయి. దీనివల్ల జుట్టు ఊడిపోవడం, చిట్లిపోవడం, సున్నితంగా మారడం వంటి సమస్యలు తగ్గుతాయి. చర్మ ఆరోగ్యం కోసం బియ్యం కడిగిన నీళ్లు అంతేకాదు మన జుట్టు కూడా నిగారింపును సొంతం చేసుకుంటుంది. బియ్యం కడిగిన నీళ్లలో ఇనోసిటాల్, ఫిట్కి ఆసిడ్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మన చర్మాన్ని మృదువుగా మెరిసేలా చేస్తాయి. ముఖ్యంగా చర్మం రక్షించి తేమను ఇచ్చి చర్మం వాపును తగ్గిస్తాయి చర్మానికి



బియ్యం కడిగిన నీళ్లు ఎంతో మంచిది. ఇక బియ్యం కడిగిన నీళ్లను మరిగించి వాటిని తాగితే అవి మన జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మలబద్ధకాన్ని అజీర్తిని నివారిస్తాయి. బియ్యం కడిగిన నీళ్లతో ఆరోగ్య ప్రయోజనాలిలా బియ్యం కడిగిన నీళ్లలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. ఈ నీటిని మరిగించి తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాబట్టి బరువు తగ్గడానికి కూడా ఇది దోహదం చేస్తుంది. బియ్యం కడిగిన నీళ్లు గుండె ఆరోగ్యానికి మంచి చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి కూడా ఉపయోగపడతాయి. మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తాయి. ఇంతకుముందు అన్నాన్ని వండేటప్పుడు గంజిని వార్చి ఆ గంజిని తాగే వాళ్ళు. గంజిని తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన శక్తి రావడమే కాక ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగేవి.

# అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!

ప్రస్తుతం చాలామంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య హైబీపీ. ప్రపంచంలో సగానికి పైగా జనం హైబీపీతో బాధపడుతున్నారు. మన జీవనశైలి విధానం, విపరీతమైన పని ఒత్తిడి, మన ఆహారపు అలవాట్లు వెరసి చాలామంది హై బీపీ బారిన పడుతున్నారు. హై బీపీ కారణంగా గుండె జబ్బులు, మూత్రపిండాలు దెబ్బ తినడం, పక్షవాతం వంటి అనేక సమస్యలతో ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు. హై బీపీ ఉన్నవారు జాగ్రత్త ఇక హై బీపీని తగ్గించుకొని నార్మల్ గా జీవించాలంటే డాక్టర్లు సూచించిన మందులు వాడడంతో పాటు మన జీవనశైలిని కచ్చితంగా మార్చుకోవాలి. హైబీపీ ని కంట్రోల్ చేసుకోవడానికి మన ఆహారపు అలవాట్ల విషయంలో కూడా జాగ్రత్తలు వహించాలి. మరి హై బీపీ ఉన్నవారు ఆహారం విషయంలో మార్చుకోవాల్సిందేమిటి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. “ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు” హై బీపీ తగ్గించే ఆహారాలు హై బీపీ తో బాధపడేవారు ఉప్పు, కారాన్ని చాలా తక్కువ తినాలి. మసాలా ఫుడ్ కూడా ఎక్కువ తినకూడదు. హై బీపీ ఉన్నవారు బీపీ కంట్రోల్ లో ఉంచుకోవాలంటే ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించాలి. బీపీని కంట్రోల్ చేసేందుకు ఉపయోగపడే కొన్ని ఆహారాలను తినడం ఎంతో మంచిది. పొటాషియం ఎక్కువగా ఉన్న ఆహారాలతో బీపీ కంట్రోల్ ఇక అటువంటి ఆహారాలలో పండ్లు కీలక భూమిక పోషిస్తాయి. అరటి పండ్లు కివి పండ్లు బ్లూబెర్రీ, బత్తాయిలు, కమలాలు, నారింజ పండ్లు, అవకాడో, బీట్రూట్, పాలకూర, వైట్ బీన్స్, వెల్లుల్లి, సాల్మన్ చేప, ఓట్స్ ఇలా అనేక ఆహారాలు మన హైబీపీని నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. పొటాషియం ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకుంటే మన బీపీ కంట్రోల్ లోకి వస్తుంది.




# వేగంగా తింటున్నారా..? జరిగేది ఇదే..!



వేగంగా ఆహారం తినడం అనేది చాలామందిలో కనిపించే అలవాటు. అయితే ఈ అలవాటు శరీరంలో అనేక సమస్యలను కలిగిస్తుంది. వేగంగా తినడం వల్ల కలిగే కొన్ని ప్రధాన సమస్యలు.వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. ఇది మన శరీరాన్ని అనేక రకాలుగా ప్రభావితం చేస్తుంది. వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే ప్రధాన నష్టాలు: వేగంగా తిన్నప్పుడు మనం ఎక్కువగా గాలిని మింగుతాము. ఇది అజీర్తి, గ్యాస్, అధిక ఆమ్లత్వం వంటి సమస్యలకు దారితీస్తుంది. వేగంగా తినడం వల్ల మనం ఎప్పుడు పూర్తిగా తిన్నామో గ్రహించలేము. దీని వల్ల మనం అవసరమైన దానికంటే ఎక్కువగా తింటాము, ఫలితంగా బరువు పెరుగుతాము. వేగంగా తినడం వల్ల మన గుండె రేటు పెరుగుతుంది. “ అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!” ఇది గుండె జబ్బులకు దారితీసే అవకాశం ఉంది. వేగంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది డయాబెటిస్‌కు దారితీసే ప్రమాదాన్ని పెంచుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం గొంతులో ఇరుక్కోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం సరిగ్గా నమిలకుండా ఉంటుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా లభించవు. వేగంగా తినడం వల్ల కలిగే ఇతర నష్టాలు: మానసిక ఒత్తిడి నిద్రలేమి చర్మ సమస్యలు జుట్టు రాలడం వేగంగా తినకుండా ఉండడానికి చిట్కాలు: ప్రతి నోటికొక ముద్ద మాత్రమే తీసుకోండి.ఆహారాన్ని బాగా నమిలి తినండి.ఆహారం తింటున్నప్పుడు చుట్టూ ఉన్న వారితో మాట్లాడకుండా ఉండండి. ఆహారం తినేటప్పుడు మీరు తినే ప్రతి ముద్దను ఆస్వాదించండి.ఆహారం తినే ముందు మరియు తరువాత నీరు తాగండి.చిన్న చిన్న భోజనాలు చేయండి. “ఊఎటవతీజీఎజీట: ఆ హోటళ్లు, రెస్టారెంట్లలో తింటే.. డైరెక్ట్ గా అక్కడికే..!” ముగింపు: వేగంగా తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే నెమ్మదిగా మరియు ఆనందంగా ఆహారం తినడం అలవాటు చేసుకోవాలి. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.

# గుడ్డు మరియు చికెన్‌లో ఏది బెస్ట్.. పోషకాలు, ఆరోగ్య బెనిఫిట్స్ తెలుసుకోండి


పిల్లల నుంచి పెద్దల వరకు రోజువారీ ఆహారంలో కోడిగుడ్లు, చికెన్ ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఆరోగ్యం కోసం రోజుకో గుడ్డు తీసుకుంటూ, ఆదివారం వస్తే చికెన్ తప్పనిసరిగా ఉండేలా చూసుకునేవారు కోకొల్లలు. ఈ రెండూ కోడికి సంబంధించినవే కాగా ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. మరి వీటిలో ఏది తినడం మంచిదో తెలుసుకుందాం. చికెన్ మరియు గుడ్లలో విటమిన్లు మరియు మినరల్స్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ రెండింటినీ తగినంత పరిమాణంలో తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణను ప్రోత్సహిస్తాయి. బరువు తగ్గడంతో పాటు వెయిట్ నిర్వహణలో సహాయపడతాయి. హృదయారోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. “రాగి సంగటిని నాటు కోడితో కలిపి తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి’’



పోషకాహార నిపుణుల ప్రకారం ఈ రెండింటినీ పోల్చి చూస్తే.. 100 గ్రాముల చికెన్‌లో 30 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అదే ఉడికించిన గుడ్లలో అయితే 12.6 గ్రాములు మాత్రమే ఉంటుంది. చికెన్ మరియు గుడ్డు రెండూ కూడా పూర్తిస్థాయి ప్రొటీన్లు కలిగిన ఆహారపదార్థాలుగా ప్రసిద్ధి చెందాయి. అయినప్పటికీ గుడ్డుతో పోలిస్తే చికెన్ లో వీటి పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటిలో శరీరానికి అవసరమైన 9 అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి ప్రోటీన్ సంశ్లేషణలో సహాయపడతాయి. చికెన్ మరియు గుడ్లు రెండూ కూడా మొక్కల ప్రోటీన్‌ల కంటే మెరుగ్గా జీర్ణమవుతాయి. ప్రతిరోజూ తప్పనిసరిగా తినాల్సిన పోషకాలుగా వీటిని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఇవి కండరాలను నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, హార్మోన్లు మరియు న్యూరోట్రాన్స్‌మిటర్‌లను సృష్టించడంలో సహాయపడతాయి. గుడ్డు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉన్నప్పటికీ చికెన్ జీర్ణం అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. గుడ్లు 97 శాతం, చికెన్ 94 శాతం చొప్పున డైజెస్ట్ అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనర్థం చికెన్ కంటే గుడ్లు అమినో యాసిడ్‌లను ఎక్కువగా ఉపయోగించగలవు. చికెన్ తీసుకోవడం ద్వారా ః విటమిన్లు మరియు ఐరన్ వంటి పోషకాలు శరీరానికి సమృద్ధిగా అందుతాయి. ఇక గుడ్లు కేవలం ప్రోటీన్స్ మాత్రమే కాకుండా ః12 మరియు కోలిన్ వంటి ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలకు నిలయం. రెండూ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు గుడ్లు దురం పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఎలుకల బెడదను తగ్గించే మొక్కలు.. ఇవి ఇంట్లో పెంచుకుంటే?

ఎలుకలు మన నివాసాలలో , పంటలలో కీటకాలు, వ్యాధులను వ్యాప్తిచేస్తాయి. దీని వల్ల మన ఆరోగ్యాన్ని, ఆస్తికి హాని కలిగిస్తాయి. ఎలుకలను నివారించడానికి మార్కెట్లో సులభంగా దొరికే రసాయనాలను ఉపయోగించడం సాధారణమైనదే. కానీ అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ హానికరం. అందుకే సహజ పద్ధతులు, ముఖ్యంగా కొన్ని వాసనలతో ఎలుకలను ఆకర్షించకుండా, తరిమి కొట్టే మొక్కలను ఉపయోగించడం ఉత్తమమైన పద్ధతి. 1. పుదీనాపుదీనా వాసన ఎలుకలకు అసహ్యంగా ఉంటుంది. పుదీనాలో ఉండే వాసన ఎలుకలను తట్టుకోలేరు. ఈ మొక్కలను ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంచడం లేదా పుదీనా ఆకులను ఎక్కడ ఎలుకలు ఎక్కువగా కనిపిస్తాయో ఆ ప్రదేశంలో ఉంచడం ద్వారా ఎలుకలను తరిమి పెట్టవచ్చు. అలాగే, పుదీనా నూనెను కూడా నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా వాసనను కొనసాగించవచ్చు.”పేరు గొప్ప ఊరు దిబ్బ.. 2. లావెండర్‌లావెండర్‌కున్న సువాసన ఎలుకలకు అస్సలు నచ్చదు. ఇంట్లో లావెండర్ మొక్కలను పెంచితే ఎలుకల సమస్య నుంచి బయటపడవచ్చు. రోజ్‌మేరీ వాసన ఎలుకలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. ఇంట్లో రోజ్‌మేరీని నాటితే ఎలుకలు ఉండవు. నిమ్మగడ్డి వాసన తాజాగా ఉంటుంది. ఈ వాసన అంటే ఎలుకలకు అస్సలు నచ్చదు. నిమ్మగడ్డి మొక్కలను ఇంట్లో ఉంచితే ఎలుకల బెడద తప్పుతుంది. 3. కృష్ణతులసికృష్ణతులసి, మన సంస్కృతిలో పవిత్రమైన మొక్కగా ప్రాముఖ్యత పొందినది. ఇది శక్తివంతమైన వాసన కలిగినందువల్ల ఎలుకలకు నచ్చదు. ఇంటి ముందర లేదా తోటలో కృష్ణతులసి మొక్కలను పెంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. ఈ మొక్కల నుంచి వచ్చే సహజ వాసన ఎలుకలను తరిమే శక్తిని కలిగి ఉంటుంది. 4. నీలగిరినీలగిరి మొక్క వాసన కూడా ఎలుకలకు ఇష్టపడే వాసనం కాదు. నీలగిరి నూనెను నీటిలో కలిపి ఎలుకలు ఉండే ప్రాంతంలో పిచికారీ చేయడం, లేదా నీలగిరి ఆకులను ఉంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. దీనిలో ఉండే వాసన అనేక జంతువులను దూరంగా ఉంచుతుంది.




# ఇదంతా నా వల్లే అంటూ అర్ధరాత్రి లేచి మరీ సారీ చెప్పాడు



అటు హీరోగా, ఇటు నిర్మాతగా వరుస సినిమాలతో సక్సెస్ లు అందుకుంటూ దూసుకెళ్తున్నారు నేచురల్ స్టార్ నాని. సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ నాని తన ఫ్యామిలీకు సరైన సమయాన్ని కేటాయిస్తూ వారితో టైమ్ స్పెండ్ చేస్తూ ఉంటారు. ఫ్యామిలీతో కలిసి వెకేషన్స్ కు వెళ్లడమే కాకుండా వాటికి సంబంధించిన ఫోటోలను కూడా ఫ్యాన్స్ తో షేర్ చేస్తూంటారు నాని. జయమ్ము నిశ్చయమ్మురా షోకు గెస్టుగా నాని రీసెంట్ గా ఫ్యామిలీ తో కలిసి వినాయక చవితిని సెలబ్రేట్ చేసుకున్న నాని, ఓ వీడియోను పోస్ట్ చేయగా ఆ వీడియోలో నాని కొడుకు అర్జున్ శ్లోకాలు చదువుతూ కనిపించారు. నాని కొడుకు అర్జున్ ముద్దు పేరు జున్ను. ఇంట్లో అందరూ అర్జున్ ను అలానే పిలుస్తారట. అయితే ఇటీవల జున్ను కాలికి దెబ్బ తగలి ఫ్రాక్చర్ అయినట్టు నాని జగపతిబాబు హోస్ట్ గా వ్యవహరిస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షో లో తెలిపారు.పిల్లలకేమైనా అయితే వారి ఫేస్ చూడలేం సంవత్సరం కిందట జున్ను కాలికి ఫ్రాక్చర్ అయిందని, సైకిల్ మీద నుంచి పడి బోన్ ఫ్రాక్చర్ అయిందని, కదలడానికి కూడా లేకుండా అయిందని, కాలు కొంచెం జరిపినా నొప్పి అనేవాడని, బాత్‌రూమ్ కి కూడా తామే తీసుకెళ్లేవాళ్లమని, పిల్లలకు ఏమైనా అయినప్పుడు వాళ్ల ఫేస్ చూడలేమని, చాలా బాధ అనిపిస్తుందని నేచురల్ స్టార్ నాని చెప్పుకొచ్చారు. అర్ధరాత్రి లేచి ఏడ్చేవాడు ఒక్కోసారి అర్ధరాత్రి నిద్ర లేచి నొప్పిగా ఉందని ఏడ్చేవాడని, ఆ టైమ్ లో తనకు, తన భార్యకు సరిగ్గా నిద్ర కూడా ఉండేది కాదని, ఒక రోజు అర్ధరాత్రి జున్ను సడెన్ గా నిద్ర లేచి సారీ నాన్న అన్నాడని, నాకెందుకు సారీ చెప్తున్నావు అనడిగితే నా వల్ల మీ అందరికీ నిద్ర ఉండట్లేదు కదా అన్నాడని, చిన్న పిల్లాడు అంత పెద్ద మాట అనేసరికి ఒళ్లు ఝుళ్లుమందని నాని ఎమోషనల్ అయ్యారు. ఇక కెరీర్ విషయానికొస్తే నాని ప్రస్తుతం దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్న విషయంతెలిసిందే

# గోల్డెన్ కలర్ లెహంగాలో గ్లామర్ తో అలరించిన రుక్మిణి!

రుక్మిణి వసంత్... ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈమె గురించే చర్చ జరుగుతోంది. కారణం వరుసగా పాన్ ఇండియా సినిమాలలో అవకాశం అందుకోవడమే అని చెప్పాలి. ప్రస్తుతం ఈమె.. కోలీవుడ్ లో ఏ.ఆర్.మురగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా నటిస్తున్న 'మదరాసి' అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఇందులో గోల్డెన్ కలర్ లెహంగా ధరించి తన గ్లామర్ తోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. అంతేకాదు అందంతో ఈ ఈవెంట్ కి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచింది రుక్మిణి వసంత్. అసలు విషయంలోకి వెళ్తే.. మదరాసి ప్రీ రిలీజ్ ఈవెంట్ లో భాగంగా గోల్డెన్ కలర్ లెహంగా ధరించిన ఈమె.. దీనికి పర్ఫెక్ట్ మ్యాచింగ్ లో సాఫ్ట్ దుపట్టా ధరించి.. తన అందాన్ని మరింత రెట్టింపు చేసుకుంది. అంతేకాదు సింపుల్ జువెలరీతో మరింత ప్రకాశవంతంగా వెలిగిపోయింది. అటు అందంగా కనిపించడమే కాకుండా ఇటు సాంప్రదాయంగా కూడా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది రుక్మిణి వసంత్.. సింపుల్ లుక్ తో.. మరింత గ్లామర్ వలకబోస్తూ ఎటువంటి హుందాతనం లేకుండా చాలా సైలెంట్ గానే అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం రుక్మిణి వసంత్ ధరించిన ఈ అవుట్ ఫిట్ అభిమానులను కూడా ఆకట్టుకుంటుంది అని చెప్పవచ్చు.్న్ రుక్మిణి వసంత్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం వరుస పెట్టి పాన్ ఇండియా స్టార్ హీరోల చిత్రాలలో అవకాశాలు అందుకుంటుంది. అందులో భాగంగానే ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వస్తున్న 'డ్రాగన్' అనే సినిమాలో ఈమె హీరోయిన్ గా ఎంపికయింది.. అంతేకాదు 'కాంతార' సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న రిషబ్ శెట్టి ప్రస్తుతం 'కాంతార : చాప్టర్ వన్' అంటూ అక్టోబర్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఇందులో కూడా హీరోయిన్ గా రుక్మిణి వసంత్ నటిస్తోంది. అలాగే కేజీఎఫ్ చిత్రాలతో సంచలనం సృష్టించిన యష్ తాజాగా నటిస్తున్న చిత్రం టాక్సిక్. ఇందులో కూడా రుక్మిణి హీరోయిన్ గా అవకాశం అందుకుంది.. ఇలా వరుసగా పాన్ ఇండియా చిత్రాలలో.. బడా హీరోలతో అవకాశాలు అందుకోవడంతో సైలెంట్ గానే పెద్ద పెద్ద ప్రాజెక్టులలో అవకాశాలు అందుకుంది అంటూ నెటిజన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈమె లైనప్ గురించి మదరాసి ప్రీ రిలీజ్ ఈవెంట్లో నిర్మాత ఎన్.వీ. ప్రసాద్ స్పష్టం చేశారు. రుక్మిణి వసంత్ కెరియర్.. నిఖిల్ హీరోగా నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది కన్నడ ముద్దుగుమ్మ. 1994 డిసెంబర్ 10న కర్ణాటకలోని బెంగళూరులో జన్మించింది. ఈమె తండ్రి కల్నల్ వసంత్ వేణుగోపాల్. ఈయన భారతదేశ అత్యున్నత శాంతికాల సైనిక అలంకరణ అయిన అశోక చక్ర కర్ణాటక రాష్ట్రం నుండి అందుకున్న మొదటి వ్యక్తిగా గుర్తింపు సంపాదించుకున్నారు.. ఈమె లండన్ లోని బ్లూమ్స్ బరీ లోని రాయల్ అకాడమీ ఆఫ్ డ్రమాటిక్ ఆర్ట్స్ నుండి నటన పట్టా అందుకుంది






# రానాతో అనుష్క ఫోన్ ముచ్చట్లు.. ఫైనల్ గా అది చెప్పేసింది..!

: స్వీటీ అనుష్క ఫ్యాన్స్ కి ఒక అదిరిపోయే న్యూస్ చెప్పింది. ఇక మీదట అనుష్క వరుస సినిమాలు చేస్తుందట. ఈ ఇయర్ ఎండింగ్ లేదా నెక్స్ట్ ఇయర్ నుంచి అనుష్క వరుసగా సినిమాలు చేస్తుందట. ఈ విషయం ఎవరో చెప్పడం కాదు స్వయంగా అనుష్క తన మాటలతోనే చెప్పింది. సెప్టెంబర్ 5న ఘాటి సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో డైరెక్ట్ గా పాల్గొనలేదు అనుష్క. ఐతే రానాతో అనుష్క ఫోన్ సంభాషణల్లో ఘాటి సినిమా ఎక్స్ పీరియన్స్ ని షేర్ చేసుకుంది. ఘాటి సినిమా చేయడం ఒక గొప్ప ఎక్స్ పీరియన్స్ గా భావిస్తున్నా అని అనుష్క చెప్పింది. పవర్ ఫుల్ రోల్ ల అనుష్క.. క్రిష్ అంతకుందు వేదం సినిమాలో సరోజ పాత్ర ఇచ్చారు. ఇప్పుడు షీలా లాంటి పవర్ ఫుల్ రోల్ ఇచ్చారని అన్నారు అనుష్క. ఘాటి లైఫ్ గురించి వాళ్ల ప్రపంచంలో జరిగే విషయాల గురించి ఈ సినిమ చాలా ఆసక్తికరంగా ఉంటుందని.. ఘాటిలుగా ఉన్న షీలా ఎలా పవ ఫుల్ ఉమెన్ గా మారిందే ఈ సినిమా కథ అని అన్నారు అనుష్క. ఐతే ఈ కథ ఇప్పుడు చెప్పాల్సిన అవసరం ఉందని ఇది కరెక్ట్ టైం అని అన్నార అనుష్క. ఇక కత్తి పట్టి చేసే సినిమాలన్నిటికీ తననే ఎంపిక చేస్తున్నార అనుష్క అనగా.. అలాంటి పాత్రలకు నువ్వు పర్ఫెక్ట్ అని రానా అన్నారు ఇక సినిమాలు ఎక్కువ చేయట్లేదు. మళ్లీ ఎప్పుడు వరుసగా సినిమాల చేసావ్ అని రానా అడిగితే.. దానికి సమాధానంగా అనుష్క ఇక మీదట వరుస సినిమాలు చేస్తానని చెప్పుకొచ్చారు. రానా అనుష్క ఫోన్ సంభాషణలు అనుష్క ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తున్నాయి. రానాతో ఘాటి సినిమా విషయాలు.. ఆఫ్టర్ లాంగ్ టైం అనుష్క నుంచి వచ్చిన ఈ ఆడియో చాట్ ఆడియన్స్ ని ఖుషి చేస్తుంది. అనుష్క కెమెరా ముందుకొచ్చి ప్రమోషన్స్ లో పాల్గొనేందుకు కాస్త ఇబ్బందిగా ఫీల్ అవుతుంది. అందుకే ఘాటి ప్రమోషన్స్ బాధ్యత అంతా కూడా డైరెక్టర్ క్రిష్ తన భుజాన వేసుకున్నారు. ఐతే అనుష్క లేటెస్ట్ గా ఘాటి గురించి సోషల్ మీడియాలో వచ్చిన ఒక ంఎ వీడియోని షేర్ చేసింది.



# ఎట్టకేలకు రిలీజ్ కాబోతున్న కార్తీ మూవీ

: తమిళ హీరో అయినప్పటికీ కార్తీకి తెలుగులో కూడా మంచి క్రేజ్ ఉంది. ఇంకా చెప్పాలంటే కార్తీని తమిళ హీరో అని తెలుగు ఆడియన్స్ అసలు భావించరు. వరుస సినిమాలతో కార్తీ కెరీర్లో ముందుకు దూసుకెళ్తూ చాలా బిజీగా ఉన్నారు. ప్రస్తుతం కార్తీ మార్షల్, సర్దార్2 సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అయితే కార్తీ వరుసగా సినిమాలను చేస్తున్నప్పటికీ అందులో ఓ సినిమా మాత్రం ఇబ్బందులకు గురవుతూ వస్తోంది. కార్తీ సరసన కృతి శెట్టి  అదే వా వాతియార్. స్టూడియో గ్రీన్ బ్యానర్ లో జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్న ఈ సినిమాకు నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో కార్తీ సరసన కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తుండగా సత్యరాజ్, రాజ్ కిరణ్, ఆనంద రాజ్, శిల్పా మంజునాథ్, కరుణాకరణ్, సుందర్, రమేష్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కార్తీ కెరీర్లో 26వ సినిమాగా తెరకెక్కుతున్న వా వాతియార్ ఇప్పటికే రిలీజ్ కావాల్సింది. కార్తీ స్పీడుకు బ్రేకులేసిన నలన్  సినిమా అనౌన్స్ చేసి రెండేళ్లవుతున్నప్పటికీ ఇంకా వా వాతియార్ రిలీజ్ కాలేదు. ఓ వైపు కార్తీ మిగిలిన సినిమాలన్నింటినీ జెట్ స్పీడులో పూర్తి చేసి రిలీజ్ చేస్తుంటే ఈ సినిమా మాత్రం వాయిదా మీద వాయిదా పడుతూ కార్తీ స్పీడుకు బ్రేకులేస్తూ వచ్చింది. ఈ సినిమా తర్వాత మొదలుపెట్టిన సత్యం సుందరం, సర్దార్ కూడా రిలీజై మంచి హిట్లుగా నిలిచాయి. దీంతో ఒకానొక టైమ్ లో వా వాతియార్ ఆగిపోయిందని కూడా వార్తలొచ్చాయి. అయితే ఎట్టకేలకు అన్నింటినీ అధిగమించి ఈ సినిమాను పూర్తి చేశారు నలన్. పలుమార్లు వాయిదా ముందు వా వాతియార్ ను జనవరిలో రిలీజ్ చేద్దామనుకున్నారు కానీ అప్పటికి షూటింగ్ పూర్తవలేదు. ఆ తర్వాత జూన్ లో అనుకుంటే అదీ కుదరలేదు. సెప్టెంబర్ 5కి రిలీజ్ చేద్దామంటే వీలవలేదు. దీంతో కార్తీ ఫ్యాన్స్ ఈ సినిమాపై ఆశలు వదిలేసుకున్నారు. ఇక ఇప్పట్లో ఈ సినిమా రిలీజవడం కష్టమేనని నిరాశ పడుతున్న టైమ్ లో ఈ మూవీ రిలీజ్ గురించి మేకర్స్ ఓ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. డిసెంబర్ లో వా వాతియార్ వా వాతియార్ డిసెంబర్ లో రిలీజ్ కాబోతున్నట్టు హింట్ ఇస్తూ ఓ పోస్టర్ ను రిలీజ్ చేసి సినిమాపై ఉన్న అంచనాలను పెంచారు. వర్షంలో తడుస్తూ కార్తీ గుర్రంపై వస్తున్నట్టు ఈ పోస్టర్ లో కనిపిస్తోంది. అందరినీ శాసించే రాజు రాకకు రంగం సిద్ధమైందని, ఈ డిసెంబర్ లో వాతావరణం మారబోతోందనే క్యాప్షన్ ను రాసుకొచ్చారు. దీంతో వా వాతియార్ డిసెంబర్ లో రిలీజ్ ఖాయమని తెలిసి కార్తీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. మరి ఇప్పుడైనా ఈ సినిమా డిసెంబర్ లో వస్తుందో లేదో చూడాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**